Registered No 1118

ఆంధ్రపత్రిక

దినపత్రిక ఆదా.

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 15-3-42 ఆదివారము MADRAS, SUNDAY MARCH 15, 1942 ★ No. 339

భావసంచారి -
తమాషా ఖులాసా

ఆస్ట్రేలియా
యుద్ధోద్ధతి
యత్నములు

"వెనుకకుతగ్గు పద్ధతుల వదలి శత్రులను నిలువరింప వలెను"

మిత్రమండలికి డా॥ వాన్‌మూక్ గారి హెచ్చరిక

'డచ్‌యిండియాదీవులకు త్వరలోనే మరల విముక్తికల్గుతుంది'

తాము దేశము వదలివచ్చుటకు కారణాలు

మెల్బోర్న్, మార్చి 14:—

"జపాను వచ్చి తూర్పు యిండియా దీవులను ఆక్రమించి, దాస్యశృంఖలములచే బంధించినది. కాని ఈ బంధం తాత్కాలికమైనదేగాని, ఎక్కువ కాలముండదు."

వాన్‌మూక్ గారు, మెల్బోర్న్ రేడియో ద్వారా, తూర్పు ఇండియాదీవుల ప్రజలకు సందేశమొసగుచు పైవిధముగా నుడివిరి.

"సముద్రముమీద, ఆకాశము మీద, భూమి మీదగూడ మిత్రమండలి దేశములు శత్రులనెదుర్కొని నిర్మూలించుచునేయుండెగాని, ఈ పోరాటము నేమాత్రమును తగ్గించవు. ఇంతవరకు మిత్రమండలి యుద్ధయంత్రము చాల మందముగా నడచుచున్నది. అందుచే, తూర్పుయిండియా దీవులను యుద్ధరంగముగా నిలుపుకొనలేకపోయినది అయితే ఇపుడిక నీయంత్రము వేగముగ పనిచేయుగ్గుచున్నది. శత్రువు దెబ్బల నివారించుకొనుటలో తృప్తిపడి యూరకొనక, తామే శత్రువులపైబడి దెబ్బతీయుటకు ప్రారంభించుచున్నది."

తాను, మరికొందరు పెద్ద యుద్యోగులు దేశము నుండి వదలి వెళ్లుట కారణములను దెలుపుచు వాన్‌మూక్ గారిటుల నుడివిరి. శత్రువులు జావాద్వీపమును ఆక్రమించుకొనగలరని తెలియుటతోనే, ఇక వెలపలనుండియైనా పోరాటమును సాగించుటకొరకు, కొలదిమంది పెద్ద అధికారులు వెంటనే విదేశములదేరుట చాల అవసరమని గవర్నరు జనరలుగారు నిశ్చయించిరి. శత్రులు నీదీవులనుండి పారదోలి తిరిగి విడిపించువరకు మేము ఒకక్షణమైనను విశ్రమింపము. మేము శత్రులనుండి పారి వచ్చినవారివలె నిరాశావశులై తూర్పొనవారము గాదు. తూర్పు యిండియాదీవులనుమరల విడిపించువరకును మిత్రమండలివారేమాత్రమును నిద్రపోరని మీరు నమ్మవచ్చును."

అమెరికాకు హెచ్చరిక

అమెరికా ప్రజల నుద్దేశించి వాన్‌మూక్ గారు, అంతకుముందు ఇటులనుడివిరి. శత్రువచే బడకుండ ఆస్తులను నిర్మూలించి, సైన్యములను వెనుకకు పునఃసంహరించుకొను పద్ధతి వెంటనే మానియవలెను. శత్రులను ఒక అడుగైనను ముందునకు పెట్టనీయకుండ, నిలదొక్కుకొనెడియత్నముతో పోరాడవలసిన సమయమువచ్చినది. మనమే ముందుగ శత్రులపైబడి కూతమూర్చుపద్ధతిని వెంటనే ప్రారంభింపవలెను."

బాండాంగ్‌వద్ద డచ్చిసైన్యము తప్పించుకుంది

జావాలో బాండాంగ్ పట్టణమును చివరవరకు రక్షించుచు పోరాడిన, డచ్చిసైన్యములలో చాలభాగము శత్రులచేతికి చిక్కకుండ తప్పించుకొనినట్లు—డచ్చి తెల్పినెంటు గవర్నరు డాక్టరు వాన్‌మూక్ గారికి వార్తలు వచ్చెను.

వాన్‌మూక్ గారు పైవిషయమును ప్రకటించుచు నిటులనుడివిరి: బాండాంగ్ వద్ద ఒక డచ్చిపటాలము మీద, శత్రువిమానములు ఎడతెరిపిలేకుండ ఆరుగంటలసేపు దాడి సాగించి బాంబులవర్షించినవి: శత్రువుల నెదుర్కొటకు డచ్చివారికి బాంబుల విమానాలుగాని, ఫిరంగులుగాని లేకపోవుటచే, వారేమియు చేయజాలకపోయిరి. అయినను డచ్చిపటాలము ఏమాత్రమును ధైర్యము కోల్పోకుండ, శత్రువులదలపడి పోరాడుచునే యుండెను.

ఆస్ట్రేలియాసైన్యం ఏమైనదో తెలియదు

బాండాంగునకు తూర్పు పడమటి పర్వతప్రాంతములలో మూడువేల ఆస్ట్రేలియా సైన్యము, శత్రులనెదిర్చి పోరాడుచున్నది. ఆ సైన్యము సంగతి యేమైనదియు ఇంకను తెలియలేదు.

సుమత్రాలో ఉత్తరప్రాంతమునందును, మధ్యప్రాంతమునందును ఇంకను పోరాటము తీవ్రముగ సాగుచునే యున్నది. అని వాన్‌మూక్ గారు తెలియజేసిరి.

జపాను నావికా బలము

జావా నావికాయుద్ధ వివరములు

అమెరికాకు ఆందోళన కలిగించుట

నావికాధికారి ప్రకటన

లండను, మార్చి 14:—

ఫిబ్రవరి 27 వ తేదిన సురుసటిదినము జావాలో శత్రునేవలు దిగు సందర్భమున మిత్రమండలి యుద్ధనావలకు జపాను యుద్ధనావలకు జరిగిన సంఘర్షణ వివరములు నేటిదినము ప్రకటింపబడినవి. మిత్రమండలి నావికాదళమునకు అడ్మిరలు డూర్మాను గారు ప్రధానాధికారిగ నుండెను. వీరి స్వాధీనమున ఆస్ట్రేలియాయుద్ధనావ ఒకటి, బ్రిటిషు యుద్ధనావ ఒకటి, అమెరికాయుద్ధనావ ఒకటి, డచ్చి యుద్ధనావలు 2 మొత్తము రేయుద్ధనావలుండెను. వీటికి తోడుగ మూడు బ్రిటిష్ డిస్ట్రాయర్లు ఒక డచ్చి డిస్ట్రాయరువుండెను. జావాను ఆక్రమించుటకై వచ్చిన జపాను యుద్ధనావలసంఖ్యా వివరములు తెలియలేదు. కాని పదివేల టన్నుల ప్రమాణముకలిగి 8 ఇంచీల ఫిరంగులుకల 2 పెద్దయుద్ధనావలు పెక్కు క్రూయిజర్లు 13 డిస్ట్రాయర్లు జపానువారు తెచ్చిరి. ఈ నిష్పత్తిమాన ఎన్నియోరెట్లు అధికముగనున్న శత్రు నావికాబలమును మిత్రమండలివారు ఎదుర్కొని పోరాడవలసివచ్చెను 27 వ తేది సాయంకాలము 4-15 మొదలు 28 వ తేది మధ్యాహ్నము మిత్రమండలినావికులు ధైర్య సాహసములతో అత్యధిక నావికా వైమానిక బలముగల శత్రువుల నెదిరించుచు పోరాటము సలిపిరి. కాని శత్రుబలము అధికమైనదగుటచే లాభము లేకపోయినది. శత్రునావలలో 8 నావలు ధ్వంసమైనవి. మిత్రమండలి యుద్ధనావలు 5 డిస్ట్రాయర్లు నాలిగింటిలో మూడు ఈ యుద్ధమున కాక తదనంతరము మునిగిపోయినవి.

నావికాధికారి మరణము

మిత్రమండలి నావల ప్రధానాధికారి అడ్మిరలు డూర్మానుగారు ఈయుద్ధములో మరణించిరని ఊహింపబడుచున్నది.

అమెరికా ఆందోళన

వాషింగుటన్, మార్చి 14:—

జావా నావికాయుద్ధపు వివరములు అమెరికావారికి ఆశ్చర్యము ఆందోళన కలుగజేసినవి. 8 ఇంచీల ఫిరంగులు గల యుద్ధనావలు జపానుకు యున్నవని మిత్రమండలివారు ఇప్పుడే తెలిసికొని కలిగిరి. జపాను నావికా బలము అంతగ చెప్పతగినది కాదనియు ఏవోపాతకాలపు యుద్ధ నౌకలు మాత్రము జపానుకున్నవనియు ఇంతవరకు మిత్రమండలి నావికాధికారులు తలచుచుండిరి. జపానునావికాదళములో మొదటి తరగతి యుద్ధనావలుండుట జావాయుద్ధములో వారు ప్రదర్శించిన నావికాబలము అమెరికావారికి ఆందోళన కలుగజేసినది.

జపానువైమానికబలము అంతగపరిగణింపతగినదికాదను భ్రమ తొలగిపోయినట్లు జావాయుద్ధము ఫలితముగ జపానునావికాబలమును తృప్తికరించుట అంత మొందగలదు. ఈ యుద్ధములో మిత్రమండలి నావికాబలమునకు కలిగిన నష్టమువల్ల పసిఫికులో మిత్రమండలి సముద్రాధికారమునకు కొంతలోటు కలుగగలదు. కాని శత్రువులబలాధిక్యతనుపాటింపక అతి సాహసముతో పోరాడి శత్రునావలను ధ్వంసముచేసిన మనవనావికులను అందరు అభినందించుచున్నారు.

ప్రిన్సు బెర్నార్డుగారు, హాలెండు రాణి అల్లుడు యుద్ధంలో వైమానికుడుగ పనిచేయుట

ఆస్ట్రేలియా జపానుతో సంధిచేసుకొనదు

అదంతా, మిత్రభేదమొనర్చుటకు శత్రుల ప్రచారము

ఆస్ట్రేలియా సైనికశాఖమంత్రి ఖండన

అమెరికా-బ్రిటనులకు ఆస్ట్రేలియా న్యూజిలండు సంయుక్తనివేదిక

సిడ్నీ, మార్చి 14:—

ఆస్ట్రేలియా జపానుతో సంధిచేసుకొనునని ధ్వనింపచేయుచు శత్రులు సాగించుచున్న ప్రచారమును, ఇచటి అధికారులు అపహాస్యచేయుచున్నారు.

సైనికశాఖమంత్రియగు ఫోర్డుగారు ఈ విషయమై యిటుల నుడివిరి:

"ఇది, బ్రిటిషు జాతీయులలోనూ, ప్రజాప్రాతినిధ్య మిత్రమండలి దేశాలలోను విభేదములు కలిగించి చీలదీయుటకొరకు శత్రువు సాగించుచున్న ప్రచారము దీనివలన యెవ్వరును మోసపోరు. బ్రిటనుకు, అమెరికాకు, ఇతర ప్రజాస్వామ్య దేశాలకు ఆస్ట్రేలియా ఇదివరకే వాగ్దానంచేసినది. దానిని ఏమాత్రము తప్పదు."

అమెరికా-బ్రిటనులకు సంయుక్త నివేదిక

వెల్లింగ్టన్, మార్చి 15:—

నిన్నటిదినమున, న్యూజిలాండు యుద్ధమంత్రివర్గము సమావేశమై, చాల దీర్ఘముగ సంప్రదింపులు సాగించినది.

ఇటీవల ఆస్ట్రేలియాకు వెళ్లివచ్చిన మంత్రులు కోట్సుగారు సల్లివాన్‌గారు (సప్లయి మంత్రి) తామచటఆస్ట్రేలియాప్రభుత్వముతో గావించిన సంప్రదింపులను గురించి పై సమావేశమున యుద్ధమంత్రివర్గమునకు వివరించిరి.

సమావేశానంతరం ప్రధానమంత్రి ఫ్రేజరుగారి రిటులు నుడివిరి "ఆస్ట్రేలియాతో ఇంతవరకుకంటె చాల సన్నిహితమైన అన్యోన్య సహకారము, సంబంధము యేర్పడినవి.

నావికా దళాధికారి ప్రశంస

లండను, మార్చి 14 —

పోర్ట్సుమవుత్‌లోని బ్రిటను నావికా దళాధికారి సర్ విలియం జేమ్సుగారు సేడు ఆల్లను నగరమున ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

జావాలో జరిగిన నావికాయుద్ధము చరిత్రాత్మకమైనది. ఎన్నియోరెట్లు అధికమగు బలముగల శత్రువులతో మనవారు పోరాడిరి. మనకు నావలు కొద్ది అన్నికొద్దియే. కొన్ని సంవత్సరముల క్రితము అన్ని దేశములకు ఒక గొప్ప నిర్ణయము గావించుకొనవలసివచ్చెను. శాంతియుతమగు జీవితము గడపుటయా, లేక మహాసంగ్రామమునకు సిద్ధపడుటయా అను ప్రశ్న అన్ని జాతులవారికి ఏర్పడెను మనము శాంతియుతమగు జీవితమును గడుపనిర్ణయించుకొంటిమి. మన శత్రువులు వేరు విధమున నిర్ణయము గావించుకొని యుద్ధసన్నాహము లొనర్పుచున్నారు. ఇప్పుడు మనముకూడ మన నిర్ణయమును మార్చుకొనవలెను. లేకున్న భగ్నమనోరథులయ్యెదము."

ఆస్ట్రేలియా న్యూజిలాండుల రక్షణను గురించియేగాక, జపానుపై సాగింపబడు నున్న తిరుగుబాటులో ఉభయదేశములును కలసి పోరాడుట కీదేశముల నెటులనుపయోగించుకొనవలెనో స్పష్టముగ విశదీకరించుచు, ఆస్ట్రేలియా, న్యూజిలాండు ప్రభుత్వములు రెండునుకలసి అమెరికా, బ్రిటిషు ప్రభుత్వములకొక నివేదికను పంపినవి. ఆస్ట్రేలియా కుజని అచటి యుద్ధమంత్రివర్గముతోను, యుద్ధపక్షపాతసంఘ సభ్యులతోను సంప్రదించి వచ్చుటవలన న్యూజిలాండు దేశమునకు అమూల్యమగు సేవయొనర్చితి." అని ఫ్రేజరుగారు నుడివిరి.

కర్టిన్ ప్రకటనకు అమెరికను అధికారుల ఆశ్చర్యం

వాషింగ్టన్, మార్చి 14:—

"జపాను యుద్ధానికి దిగి 95 రోజులైనది. అప్పటినుండి జపాను దక్షిణదిశకు ముందుకువస్తున్నది. అయినా, నేటివరకు కూడ, ఆస్ట్రేలియా, అమెరికాతో నేరుగా సంబంధ నెలకొల్పుకొన గలుగలేదు" అని ఆస్ట్రేలియా ప్రధానియగు కర్టిన్ గారు నిన్నరాత్రి గావించిన రేడియో ప్రసంగమునందు అన్నారు.

అమెరికా ప్రభుత్వాధికారిని ఈవిషయమై ప్రశ్నింపగా, "ఇదంతా నాకు అర్థమగుట లేదని" అన్నాడు. "రూజ్వెల్టు అగ్యక్షుడు, వచ్చినవారికందరకును దర్శనమిచ్చి స్వయంగా మాట్లాడుచునేయున్నాడు." అట్టిస్థితిలో కర్టిన్ గారు అట్లా అనుట నాకు ఆశ్చర్యముగనే యున్నది అని పై అధికారి పల్కెను.

గత గురువారం నాడు, ఆస్ట్రేలియామంత్రి, కర్టిన్ గారి నుండి రూజ్వెల్టు అగ్యక్షునికి అందజేసిన సందేశమునుగురించి ప్రశ్నింపగా, పై అధికారి "ఆవిషయమై తనకేమియు తెలియదు" నెను.

ఆస్ట్రేలియా సమీప దీవులపై జపాను దాడులు

ధర్వడే దీవులపై బాంబులు

మెల్బోర్న్, మార్చి 15:—

నిన్నటిదినం, జపాను విమానాలు, "ధర్వడే" దీవి పరిసరముల యందున్న దీవులపైన జపాను విమానములు దాడిసాగించి బాంబులు వేసినవని, ఇచటి సైనికాధికారులు ప్రకటించిరి.

వివరములు ఇంకనూ తెలియలేదు. కాని ఇది అంత పెద్దయెత్తుమీద జరుగలేదనిమాత్రం తెలియవచ్చినది.

ఈ దీవులు, ఆస్ట్రేలియా వాయవ్యతీరమునకు ముప్పదిమైళ్ళ దూరమున నలదు మాత్రమే వున్నవి.

జపానును ఓడించుటకు ఆస్ట్రేలియా ఇండియాలు ఆయువుపట్టులు

వెంటనే ఈ రెండు దేశములకు సమస్త సహాయము పంపవలెను

బ్రిటనులో ఆస్ట్రేలియా ప్రభుత్వప్రతినిధి హెచ్చరిక

లండను, మార్చి 14:—

"జపానుపై పోరాటమునకు, ఆస్ట్రేలియా ఇండియా దేశములు, ఆయువుపట్టులు. అందుచే, యేమాత్రం ఆలస్యమొనర్పకుండ, ఈ దేశములకు వెంటనే సకల సహాయమును పంపి బలపరచుకొనుట అత్యావశ్యకము" ఆంగ్ల దేశమునకు, ఆస్ట్రేలియా ప్రభుత్వ ప్రత్యేకప్రతినిధిగ వచ్చిన సర్. ఎ.ఎల్. పేజ్ గారు మేన్సన్ ఫ్లిట్టునందు నేటిరాత్రి ఉపన్యసించుచు పైవిధముగా హెచ్చరించిరి.

"జపానును జయప్రదముగ నెదిర్చిపోరాడుటకు, ఆస్ట్రేలియాయే మిక్కిలి అనుకూలమైనరంగము అందుచేత, అమెరికా, బ్రిటను దేశములు రెండును, ఆధునిక ఆయుధయంత్ర పరికరముల నన్నిటినీగూడ, వెంటనే ఆస్ట్రేలియాకు సమృద్ధిగా సప్లయిచేయవలెను. మాకు ఇంకనూ చాల యుద్ధనౌకలు కావలెను, ఆహారపదార్థములను ఆయుధసామగ్రిని చేరవేసుకొనుటకు నౌకలుకావలెను. అన్నిరకములలోనూ చాల విమానములు కావలెను. ఫైటరులు కావలెను, బాంబరులు కావలెను, అన్ని విధములగు ఫిరంగులును కావలెను, టాంకులు కావలెను. మావద్దనున్న ఆయుధములకు మందుగుండు సామగ్రి గూడ విస్తారముగ కావలసియున్నది. వీని అన్నిటికంటెను యెక్కువగ, శత్రువులకు లొంగిపోవుటకంటె ప్రతి అంగుళమున పోరాడుచూ రణరంగములో హతులైపోవుటకు మాకు కావలసిన సప్లయిలను పంపి, మిత్రమండలి యుద్ధవ్యూహమును అమోఘముగ నిర్వహించుటకు నిశ్చయంగల సాయం కర్తవ్యము కావలసియున్నది." అని పేజ్ గారు నుడివిరి.

జర్మనీపై బ్రిటిష్ విమానదాడి

కలోనులో గొప్పమంటలు

లండన్, మార్చి 14:—

విమానశాఖవారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు:—

గతరాత్రి మన బాంబరులు పశ్చిమ జర్మనీ మీదికి వెళ్లెను. కలోనునువారు లక్ష్యముగా నుంచుకొనిరి. కలోను మీద చాల బాంబులు వేయగా చాల గొప్ప మంటలు కనబడెను.

గతరాత్రి శత్రు ఆక్రమిత దేశములయందలి విమానాశ్రయములపైగూడ మనవారు బాంబులు వేసిరి. శత్రు సముద్రములలో గనులుగూడ నాటిరి. మన విమానములు నాల్గు కనబడుటలేదు.

అక్రమ సంతానము

రోము, మార్చి 14:—

అక్రమ సంతానమునకుయికముందు ప్రభుత్వమువారన్ని యేర్పాటులు చేయుటకు మంత్రివర్గమువారు నేటిసభలో నిర్ణయము గావించిరి.

మోరెస్బీ రేవుపై శత్రుదాడి

నష్టం ఎక్కువలేదు

సిడ్నీ, మార్చి 14:—

నేటిదినం, శత్రువిమానములు, మోరెస్బీ రేవు ప్రాంతమంతతిరిగి తీవ్రమైనదాడి సాగించినవి. ఇందులో పెద్దరకము విమానములు తొమ్మిది పాల్గొనినవి. ఇవి ఒక్కతరంగముగావచ్చి, తెచ్చిన బాంబులన్నిటినీ అంతటనూ గుప్పించినవి. నేలనుండి మన ఫిరంగుల బారుచేసి ఆకాశమంతగ అగ్నిగుండ్లను వెదజల్లగనే, శత్రువిమానములు పారిపోయినవి. ఈదాడిలో జరిగిన నష్టము ఇంకను తెలియలేదు. అని "సిడ్నీసన్" పత్రికా విలేఖరి మోరెస్బీనుండి తెలుపుచున్నాడు.

శుక్రవారమునాడు గూడ శత్రువిమానములొకదాడి జరిపెను. అది మోరెస్బీపై 12 వ దాడి. దానివలన ఒకరికి గాయములు స్వల్పముగా దెబ్బలు తగిలినవి.

మార్షల్ చాంగ్ భారతదేశ పర్యటనము

చిత్రపటముల ప్రదర్శనము

బొంబాయి, మార్చి 14:—

చంకింగు రేడియో ఈక్రింది విధముగా తెలుపుచున్నది:—

మార్షల్ చాంకైషేకుగారు భారతదేశమునకు వచ్చినప్పుడు తీసిన 100 చిత్రపటములు రేపటినుండి మూడు రోజులు చంకింగులో ప్రదర్శింపబడును. వీనిలో మార్షల్ చాంకైషేకు గాంధి, నెహ్రూలను చూచి నప్పుడుతీసిన బొమ్మలు, కైబదీకనుమకు వెళ్లినప్పుడు తీసిన బొమ్మలు, భారతసేనను పరిశీలించినప్పుడు తీసిన బొమ్మలు, కన్మింగులో సన్మాన సమయమున తీసిన బొమ్మలు, చంకింగు తిరిగివచ్చినప్పుడు తీసినబొమ్మలు కలవు. (అ. ప్రె.)

రాబూల్ రేవుపై ఆస్ట్రేలియను దాడి

శత్రువిమానముల ధ్వంసమొనర్చుట

కాన్బరా, మార్చి 14:—

ఆస్ట్రేలియా విమానములు నిన్న రాబూల్ రేవు పట్టణముమీద తీవ్రమైన దాడి సాగించి అచటి విమానాశ్రయమున నున్న విమానములలో చాలభాగము ధ్వంసము చేసినవి.

ఆస్ట్రేలియా విమానములు విసిరిన బాంబులలో నొకటి సూటిగా ఒకశత్రువిమానానికి తగిలినది. మరియొకబాంబు తగిలి రెండు విమానములు ధ్వంసమైనట్లున్నది. మరియొక చోట 10 విమానములు చాలదగ్గరదగ్గరగా కూర్చియుంచబడియున్నది చాల బాంబులు వానిమీద్యనే పడి ప్రేలినవి.

రష్యాకు రుమేనియా, బల్గేరియా సైనికులు

బల్గేరియా ప్రతిఘటనము

అంకారా, మార్చి 14:—

రష్యాయుద్ధమునకు మనుష్యులను పంపవలెనని జపానువారు కోరినకోర్కెకు రుమేనియా బల్గేరియా ప్రజలు ప్రతికూలముగా నున్నారు. ఈప్రతికూల్యము ఆగ్రజాకారోజు హెచ్చుచున్నది. మేము శాంతముగా నుండగోరెదమను. ప్రకటన పత్రములు, ఆంటెనెస్కూకు ప్రతికూలమగు పత్రములు వీధులలో నంటించబడి వసంతకాలపు పోటుకు తాము 3 లక్షలమందిని పంపజాలమని తెలుపుటకు తగిన స్థితిగతు లేర్పడియున్నవి. రుమేనియా విసిగిపోయినది. ట్రాన్సుల్వేనియా తిరిగిరమ్మనుచున్నదని అభిప్రాయము ప్రజలలో వ్యాపించియున్నది. బల్గేరియాగూడ చాల సహాయము చేయవలెనని జర్మనులు కోరెదరని తలచుచున్నారు. జర్మనులు క్రిమిడిచేయుటచేత రష్యాయుద్ధమునకు వాలంటీర్లు పంపుటకు బోరిస్ రాజు అంగీకరించెను. కానిజర్మనులు యింతటితో తృప్తిపడలేదు. రష్యాకుగాని, ఆఫ్రికాకుగాని సైనికులు పంపనిచో గ్రీసులో పొగాకు పండు జిల్లాలు తమవి కానివని వారు బల్గేరియాకు హెచ్చరిక గావించినట్లు తెలియుచున్నది. ఈ కారణమువల్ల ప్రధానిబిలోగారు రాజీనామా చేయుదలచెనుగాని రాజు రాజీనామా నంగీకరింపలేదు. అని తెలియుచున్నది.

ఉత్తర బర్మాకు తంతివార్తలు

బొంబాయి, మార్చి 14:—

భారతదేశ సరిహద్దుల కావల మాండలే పోవు తంతి తీగెలకు నిన్న ఉ॥ 9-55 గంటలనుండి యేదో నిరోధ మేర్పడుటచేత ఉత్తరబర్మాకు పంపు తంతివార్తలు చాల ఆలస్యముగా చేరును అని తపాలా శాఖవారు ప్రకటించుచున్నారు. (అ. ప్రె.)

చైనా యుద్ధము

హోనాన్ రాష్ట్రమున జపాను సైన్యములకు అపారమగు నష్టము

హాంకో-కాంటను రైలుమార్గమున శత్రువ్యూహం

చంకింగు, మార్చి 14:—

"జపాను సైనికాధికారులిప్పుడు కాంటన్ హాంకో రైలుమార్గము పాడుచుకతమ సైన్యములను కేంద్రీకరించుచున్నారు అయితే దీనిని చూచి ఆందోళనపడవలసిన అవసరము ఏమీ లేదు." అని చైనా సైనికాధికారి యొకరు నిన్న పత్రికావిలేఖరులతో ప్రసంగించుచు తెలియచేసెను.

క్రిందటిసారి తోలిన దెబ్బనుండి జపాను సైన్యము లికను తోలుకొనలేదు. అందుచేత ఇంకను మరికొంతకాలము వరకు శత్రువులు క్రొత్తదాడులను తలపెట్టరేరు. హాంకోనగరమునందలి జపానుసైన్యముల సంఖ్యను ఇటీవల 30 వేలవరకును హెచ్చించుకొనిరి. కాని కొత్తగా వచ్చిన సైన్యము లంతగట్టివి గాదు. వానిలో చాలభాగము మంచూరియా నుండి కొరియానుండి వచ్చినవి.

ప్రస్తుతము ఫార్మోసాదీవిలో బలమైన జపానుసైన్యము వున్నది. ఈ సైన్యమును చైనాకోస్తాయందు గల పూకియాంగ్ రాష్ట్రమున దింపి, దాని నాక్రమించుటకు వినియోగించుకొనవచ్చును. అని పై అధికారి నూచించెను.

హోనాన్ రాష్ట్రమున పోరాటము

హోనాన్ రాష్ట్రపు దక్షిణ ప్రాంతమున వున్న జెకింగు పట్టణముచుట్టు ఈనెల 9, 10 తేదీలయందు భయంకరమైన పోరాటము జరిగినది. అచట శత్రుసైన్యములు 9 తేదీన హోనాన్ నైఋతి భాగమునుండివచ్చి చైనా సైన్యముల పైబడెను. కాని ఆ మరునాడు చైనీయులు తిరుగుదాడులు సాగించి, అపారమగు నష్టము కల్గించి శత్రువును వెనుకకు పారదోలిరి. మార్చి 10 తేదీన ఆప్రాంతమునందే, రెండు, స్థిల్లుస్థిరంగలతో ముందుకు వచ్చుచున్న శత్రుసైన్య దళమును గూడ అడ్డగించిరి ఇచట జరిగిన పోరాటమున 800 జపాను సైనికులు చంపబడిరి.

ఉగాది ఉత్సవములు

ప్రతిచోట సభలు జరిపి ఆంధ్రరాష్ట్ర తీర్మానము గావింపవలెను

బెజవాడ, మార్చి 14:—

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి నుమ్మిశెట్టి వెంకటసుబ్బారావుగారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

17-3-42 తేదీ మంగళవారము నూతన సంవత్సరాది యగుటచే ఆనాడు ఆంధ్రదేశములో ఉగాది ఉత్సవములు జరుపవలసినదిగా కోరుచు 9-3-42 తేదీన బెజవాడలో సర్ విజయరాగవాచారి అగ్యక్షతన సమావేశమైన కార్యనిర్వాహక సభలో తీర్మానించబడినది. ఈవిషయమై ఇటీవల మహాసభాధ్యక్షులు సర్ విజయరాగవాచారి పత్రికలలో విజ్ఞాపనమును గావించిన విషయము ఆంధ్రదేశీయులు గమనించి యుందురు. ఉగాది ఆంధ్రులకు ప్రాముఖ్యమైన పండుగ. కనుక ఆంధ్రదేశములోని అన్నిజిల్లాలయందు ప్రతిగ్రామమును "ఉగాది ఉత్సవము" పైభక్తిగౌరవముగ జరుపవలయును. మహాసభ నూతన నిబంధనావళి నడుపుచుంటి ఇంతవరకు ఏర్పడిన గ్రామ, పట్టణ, తాలూకా జిల్లా ఆంధ్రసభలన్నియు ఆనాడు సాయంత్రము పంచాంగ శ్రవణముతో బాటు బహిరంగసభలు సమావేశపరచి ఆంధ్రోద్యమమునుగూర్చి ప్రబోధించి "ఆంధ్రరాష్ట్ర తీర్మానమును" ఆమోదించి, మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (మద్రాసు) గారికిని, ఆంధ్రమహాసభా కార్యాలయమునకు తెలుపవలయునని కోరదగినదైనది.

బాబు కృష్ణన్

అరుణోదయమువరకు నృత్యముచేయగలడు !

సాయంత్రమగుసరికి పూర్తిగా అలసిపోయి, పరుండుటకు తప్ప ఇంకెందుకూ పనికిరా కనిపించునా? బాబువలె బయటకు నెట్లుటకు, మిమ్ములను అలసట ఆటంకపర్చుచున్నదా? బలమద్దము, నిస్సత్తువ, మూత్రపిండవ్యాధులు—యీముగ్గురు "తైనాతులు" మిమ్ములను కృశింపజేసి, మీ ఉత్సాహములనణచివేయుచున్నారా? దానిని కుదుర్చుట అతి సులభము !

మీరు చేయవలసినదల్లా ప్రతి ఉదయం త్రాగుటయందు ఒకమోతాదు "కృష్చన్"ను సేవింపుటయే. కృష్చన్ యొక్క అద్భుత గుణము, మిమ్ములను సుఖముగా నుంచుమాడు ముఖ్యాంగములను క్రమ పద్ధతికి తెచ్చును. కృష్చన్ సాల్టు ప్రేగులను శుభ్రపర్చి, ప్రతిదినము ఆరోగ్యమయిన సుఖవిరేచనమగునట్లు చేయును. కృష్చన్ సాల్టు కాలేయమును బలపర్చి ముఖ్యమైన పైత్యరసమును సమృద్ధిగా పుట్టునట్లు చేయును. అది మాత్రపిండమును శుభ్రపర్చి దేహములోని కల్మషము లన్నిటిని త్రోసివేయుటకు తోడ్పడును.

'ఆ కృష్చన్ తత్వము లేకుండా' ఇంకొక దినం గడుపకుడు. ఉత్సాహముగా నుండుము! నేడే కెమిస్టులవద్దనుంచిగాని లేక స్టోరులవద్దనుంచిగాని ఒక కృష్చన్ సాల్టు సీసాను తెచ్చుకొనుడు. No. 15

కృష్చన్ సాల్టు

మానసఫలితములు

మార్చి 1942 నుంచి 1 సంవత్సరములో మీ ధనము, ఆరోగ్యము, కుటుంబము, సంతానము, ఉద్యోగము, ప్రయాణములు, మార్పులు, శుభాశుభదినములలో 12 మాస వివరములు ఆరు, పేదు దేబీలకు తక్కువగానుండ విపులముగా తెలుగున వ్రాసి పంపబడును. మీ జాతకచక్రముతోపాటు ఒకరూపాయి మనీఆర్డరుద్వారా పంపుడు.

దేవీ జ్యోతిషాలయము
ఏలూరు. ప॥గో॥

గాలియాత

నీటియందీదినట్లే గాలిలోకూడా యీదవచ్చునని ఇందు ఋజువుచేయబడినది. ఈపద్ధతి రాంఘర్ కాంగ్రెసులో ప్రదర్శింపబడి శ్రీ మహాదేవదేశాయి, జవహర్ లాల్ నెహ్రూ, అజద్, మున్నగువారిచే కొనియాడబడినది. శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు దీనికి తొలిపలుకు వ్రాశారు. సర్ రాధాకృష్ణన్ ప్రభృతులు దీనిని పొగడిరి. అనేకులు దీనిని పఠించి అభ్యసించుటచే పలుదుర్రోగములనుండి విముక్తులై పూర్ణారోగ్యమును బలమును పొందియున్నారు. వెల ఒక రూపాయి. పోస్టేజి 4 అ.

మా యోగమఠములో సకల దీర్ఘవ్యాధులకును అతి సులభమైన యోగశాస్త్రపద్ధతులతోఁ సుఖకరమైన చికిత్స చేయబడును ఉత్తరములు తెలుగులో విడిగా వ్రాయుడు

శేషభట్టర్, వీరరాఘవాచార్యులు,
ఇలింద్రవారివీధి, ఒంగోలు.

ఈస్టరనుగ్రూపు కౌన్సిలు

ఆస్ట్రేలియా భాగస్వామ్యమున మార్పు

సర్ బెర్ట్రాంట్రీ వెన్సు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 14:—

ఈస్టరనుగ్రూపు కౌన్సిలులో ఆస్ట్రేలియా ప్రతినిధిగాఉన్న సర్ బెర్ట్రాంట్రీ వెన్సు ఆస్ట్రేలియాకు పోయేముందు యీక్రింది విధంగా ఒకప్రకటన చేసెరి:—

ఈస్టరనుగ్రూపు కౌన్సిలులో ఆస్ట్రేలియా భాగస్వామ్యమున చాలామార్పులు చేయవలసిన అవసరం యేర్పడ్డది. ప్రథమంలో ఆస్ట్రేలియా యందు చేరినపుడు ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజీలెండు దక్షిణాఫ్రికావర్గం యేర్పడెను. ఈదేశాలన్నీ కలిసి పరస్పరం యుద్ధమునకు కావలసిన సప్లయిలన్నింటిని భర్తీచేసుకోవచ్చునుకొనిరి

జపాను దక్షిణదండయాత్రతో గత మూడుమాసములలో పరిస్థితులు మారినవి ఈవర్గంలోఉన్న నాలుగుదేశాలను శత్రువు ఆక్రమించెను. ఈవర్గం రెండైపోయింది. రాకపోకల కదివరకుకంటే యిబ్బంది యేర్పడ్డది. ఇండియాకు ఆస్ట్రేలియాకు యేర్పడ్డ ఉపద్రవంతో ఆయాదేశాలు స్వయంగా కావలసిన యేర్పాట్లు చేసుకోవలసి వచ్చింది. అందు మూలంగా యీవర్గానికంతకు సప్లైలజేయటం అసంభవం.

ఆస్ట్రేలియా యింతవరకు ఒప్పుకున్న పనులజేయును. ఈ వర్గంలోని దేశాలకు సహాయం చేయుటకుకాని యికముందు యిదివరకువలె యెక్కువగా యితర దేశాలకుసప్లై చేయలేదు. ప్రధానమంత్రి కర్టిసుగారు చెప్పినట్లు ఆస్ట్రేలియా పసిఫికు సైర్యతిరంగంలో అమెరికా సం. రా. లతోను న్యూజీలెండుతోను పూర్తిగాకలిసి పనిచేయవలసి ఉంటుంది. ఇపుడు శత్రువుమీదికి ఉద్ధతిగా పోవలసి ఉంటుంది. అందుకు యీరంగంలో మా శక్తినంతా ఉపయోగించుకోవలె. ఆస్ట్రేలియా ఇండియాప్రాంతి యుద్ధరంగాలకు అవసరంగా కావలసిన సహాయంచేయ ప్రయత్నించును. కాని యిపుడు యిక్కడపస్తున్న పనిమాత్రం యిప్పటికి యింతటితో పూర్తి అయినది.

ఈ కౌన్సిలు ఒక సమాలోచనతో సప్లయి యేర్పాటుకు వచ్చెరి. ఒక సంవత్సరం పనితో ఇండియా ఆస్ట్రేలియాలు శత్రునిరోధానికి బాగా సంసిద్ధమయ్యెను, కాని యీ సామగ్రి వంతను మంచి రాజనీతితో నుపయోగించుకోవలెను. ఏ దేశమున కాదేశం తన పనులను చూచుకోవలసివచ్చినా అట్లే చేయవలెను.

నేను వివరాలు చెప్పలేను గాని ఆస్ట్రేలియా పారిశ్రామికాభివృద్ధికి చాలా సహాయం చేసిందని గర్వపడగలను. ఇతర దేశాలు, ముఖ్యంగా ఇండియా మాకు యీ కౌన్సిలు ద్వారా చేసిన సహాయానికి కృతజ్ఞుడను. ఇండియా నుంచి యికముందు గూడా సహాయం కావలెను. ఇండియాలో ఆస్ట్రేలియా ప్రేదు కమిషనరు యీ కౌన్సిలులో ఆస్ట్రేలియా ప్రతినిధిగా నుండి తన విధులను నిర్వర్తించును.

నేను పోబోయేముందు ఇండియా నాయెడల జూపిన ఆదరగౌరవాలకు కృతజ్ఞత తెల్పుచున్నాను. మున్ముందు ఆస్ట్రేలియా ఇండియా దేశములు పరస్పరాభివృద్ధికికలసి పనిజేయునని ఆశించుచున్నాను. (ఆ. ప్రె)

ఇంగ్లీషు ఛానెలులో విమాన యుద్ధము

10 శత్రువిమానములు నాశమయ్యెను

లండను, మార్చి 14:—

నేడు ఉదయము ఛానెలుపై జరిగిన విమానయుద్ధములో బ్రిటిషు ఫైటర్లు 9 శత్రు ఫైటర్లను నాశముచేసెను. నేటి మధ్యాహ్నము మన విమానములు మరల ఛానెలుమీదికి వెళ్లి మరియొక శత్రుఫైటరును నాశముచేసిరి. అనగా నేడు 10 శత్రువిమానములు నాశమయ్యెను. మన విమానమొక్కటి గూడ నష్టము కాలేదు.

బ్రదికిన నావికులు

కెనడా చేరుట

కెనడాలేవు, మార్చి 14:—

ఇటీవల మిత్రమండలివారి వ్యాపారనావ యొకటి టార్పెడో దెబ్బకుగురియై మునిగిపోయెను. దానిలోనుండి తప్పించుకొన్న 20 మంది నావికులు, చాల డస్సి, మంచు దెబ్బకుగురియై కెనడా తూర్పు తీరకేవులోదిగిరి. 84 గంటలు వీరు లైఫ్‌బోట్లలో కాలము గడిపిరి.

లిబియాలో ఫిరంగుల యుద్ధము

శత్రురేవులపై తీవ్రవిమాన దాడులు

ఫ్రెంచిసైన్యములు; శత్రుదుర్గము నాక్రమించుట

ఇటాలియను సైన్యము ఖైదులగుట

లండను, మార్చి 14:—

దక్షిణ లిబియాలో స్వతంత్ర ఫ్రెంచిసైన్యములకును, ఇటాలియను సైన్యములకును తీవ్రమగు పోరాటము జరిగినట్లును, కెబీర్ అను దుర్గమును ఫ్రెంచిసైన్యములు ఆక్రమించినటులును స్వతంత్ర ఫ్రెంచి అధికారులు ప్రకటించిరి.

ఫ్రెంచి సైన్యములు, నిన్న లిబియా దక్షిణ సరిహద్దులలో చాల ప్రదేశములపై ఒకేసారి దాడి సాగించెను. అన్ని ప్రాంతములలోను ఫ్రెంచి సైన్యముల ప్రయత్నములు సఫలమయ్యెను. "మర్జూక్" నకు దక్షిణముగనుక, ఆలో-ఎన్. కెబీర్ అను శత్రు దుర్గమును ఫ్రెంచి సైన్యములు ఆక్రమించి, అందలి ఇటాలియను సైనికపటాలములను ఖైదీలుగా పట్టుకొనిరి. అచట స్థావాలమందుగుండు సామగ్రిగూడ చేజిక్కినది. మన సైన్యము లచటనున్న పెట్రోలు గిడ్డంగిని, మందుగుండు గిడ్డంగులను ప్రేల్చివేసిరి. అచటనున్న విమానాశ్రయమును ధ్వంస మొనర్చిరి. "ఎల్ అర్నెబ్" అను ప్రదేశమువద్దనున్న విమానాశ్రయముపై ఫ్రెంచివిమానములు జాంబుమవేసి శిథిలపరచినవి. అచట నున్న శత్రువిమానములలో మూడు తగులబెట్టబడెను.

ఉభయపక్షములకు ఫిరంగుల యుద్ధము

కైయిరో, మార్చి 14: —

మధ్యప్రాచ్యమునందలి సైనికాధికారులు నేడు గావించిన ప్రకటనయందీ క్రింది వివరముల దెలిపిరి. లిబియాయందు ఉభయపక్షములును దూరముగ నుండి, ఒకరిపైనొకరు ఫిరంగిసుండ్లను వర్షించుకొనుచున్నారు. బ్రిటిషు ఫిరంగులు, శత్రులకు ఆయుధములు మొదలగువానిని చేరవేయుచున్న మోటారుబండ్లపై సుండ్లను బాటుచేసి చెల్లాచెదరు చేసెను. శత్రు ఫిరంగులు సుండ్లను వర్షించుచున్నను లక్ష్యపెట్టక వేసుచూచుటకు వెళ్లిన మన సైనికదళములకును, శత్రుదళములకును అచ్చటచ్చట తీవ్రమగు సంఘర్షణలు జరిగినవి ఈ పోరాటములలో శత్రులు చాలనష్టముతో వెనుకకు కొట్టివేయబడిరి.

యుద్ధప్రాంతములయందు అగ్రభాగములయందును టొబ్రూకుదుర్గముమీదను, శత్రువిమానములు ఎక్కువగ విహరించుచు చురుకైనదాడులు సాగించెను. మన నేలఫిరంగులు ఒక శత్రువిమానమును సముద్రములోనికి పడగొట్టెను. మరియొకటి మండిపోయెను. బ్రిటిషువిమానములు రెండు శత్రువిమానములను పడగొట్టెను.

గ్రీసుపట్టణములపై దాడి

బ్రిటిషువిమానములు నిన్నటి రాత్రి పిరాస్ (గ్రీసు) ప్రాంతముపై దాడిసాగించెను. క్రీటుదీవి దక్షిణభాగమునందున్న ఒక విమానాశ్రయముపైన గూడ, బ్రిటిషువిమానములు దాడులు సాగించి చాల నష్టపరచెను. ఈ దాడులనుండి మన విమానములన్నియు సురక్షితముగ తిరిగి వచ్చెను.

మాల్టాపై నిరుపయోగమగు శత్రుదాడులు

నాల్గు విమానములు వడగొట్టబడెను

లండన్, మార్చి 14:—

మాల్టాదీవిపైని ఇంకను అసంఖ్యాకములగు విమానపోరాటములు జరుగుచునేయున్నవి. నేడు అధికారులు గావించిన ప్రకటన వలన ఈ క్రింది వివరములు దెలియవచ్చెను. గత రాత్రి శత్రువిమానములు మాల్టాపై రెండుసారులు దాడులు సాగించెను. నేడుదయమింకను కనుమసగకనుండగనే శత్రుల ఫైటరు విమానములు మాల్టాపైకివచ్చి విహరించుచుండెను. తరువాత తమ బాంబరు విమానములు వచ్చులోపలనే, మన విమానములకు పనికల్పించి అలసిపోవునట్లు చేయుటకు శత్రువు లీఫైటరు విమానములను పంపియుండురు. మన నేలఫిరంగులు రెండు శత్రువిమానములను పడగొట్టెను. పిమ్మట మన విమానములు నాల్గు జర్మను విమానములనెదిర్చి, వానిలో ఒక విమానమును సముద్రములోనికి కూల్చివేసెను. నేటి మధ్యాహ్నం, నాకాదళ విమానములు మరియొక శత్రువిమానమును పడగొట్టెను. ఈశత్రుదాడులవలనను, అనేక యితర విమాన పోరాటములవలనను, మాల్టాయందు ప్రజలలో ఒకరికి కొంచెముగ దెబ్బలు తగిలెను. ప్రజలకు ఆస్తికి, అత్యల్పమగు నష్టముగూడ కొంత జరిగెను.

రష్యాలో నాజీనష్టాలు

రషియాకు మరి రెండు జర్మను డివిజనులు

ఫిన్లండు యుద్ధము మానుకొనునా ?

అంకారా, మార్చి 14:—

గ్రీసునందు రిక్రూటుచేయబడిన రెండు జర్మని సైనికడివిజనులు రుమేనియా సరిహద్దులందాటి రషియా ప్రవేశించినట్లు ఇచ్చటికి వచ్చినవారు తెలుపుచున్నారు.

ఫిన్లాండు యుద్ధము మానుకొనునా ?

స్టాకుహోం, మార్చి 14:—

హెలిసింకిలో నిన్నటిదినము ఫిన్లాండు పరిశ్రమశాఖామంత్రి టానరుగారు రహస్యసమచు రషియా యుద్ధములో పాల్గొనుటకు ఫిన్లాండు త్వరలోనే మానుకొనవలయునన ఆశను ప్రకటించిరి. తూర్పు కరేలియాలో ఫిన్లాండుకు అవసరమగు రాజ్యభాగములు ఫిన్లాండు నేలల స్వాధీనమునందున్నవి యుద్ధము ముగిసిన గాని ఈ భూభాగముల భవిష్యత్తును గురించి నిర్ణయము గావింపనీలుండదు. ప్రస్తుతము రషియాతో ఫిన్లండు ప్రత్యేకముగ సంధిచేసికొనవీలులేదు.

మాజీమంత్రి పాసికివిగారు మాట్లాడుచు 1939 వ సంవత్సరమున జర్మని నుద్దేశించి బాల్టికు సముద్రప్రాంతములందు రషియనులు సంరక్షణకార్యములకు గంగిరనియు, కాని ఫిన్లాండుకు చేరిన హాంగోనగరమును రషియనులు కోరుటవల్ల రషియను ఫిన్లండుకు సంఘర్షణ మేర్పడినవనియు అభిప్రాయము తెలిపిరి.

రషియాలో మరణించిన ఫిన్లాండు సైనికులు

లండను, మార్చి 14:—

రషియాయుద్ధములో మరణించిన ఫిన్లాండు సైనికులనుగురించి ఇటీవల ఫిన్లాండు పార్లమెంటులో చర్చ జరిగెను. ఒక సభ్యుడు ఈ విషయమై మాట్లాడుచు 1940 వ సంవత్సరము యుద్ధమున మరణించినవారి కంటె యెక్కువమంది ఫిన్లండు సైనికులు ఈ యుద్ధములో మరణించిరనియు, కొన్ని జిల్లాలలో మగవారందరు యుద్ధమున మరణించిరనియు ఇట్లే కొంతకాలము జరిగిన ఫిన్లాండుజాతి ఈ జననష్టమును భరింపజాలకు అంతరింపవచ్చునని యు చెప్పెను.

మాస్కో, మార్చి 14:—

నిన్నటిదినము అన్నిరంగములందు తీవ్రమగుపోరాటము జరిగినట్లు సోవియటు సైనికాధికారులు ప్రకటించుచున్నారు. 14 వ తేది జరిగిన యుద్ధము ఫలితముగ యుద్ధపరిస్థితులయందు చెప్పతగినమార్పు కలుగలేదు వాయవ్యపు యుద్ధరంగమున 9 జనావాసములను రషియనులు స్వాధీనపరచుకొనిరి. స్మోలెంస్కు లియాజమరోడు ప్రాంతమున ఉత్తరమువైపున 11 గ్రామములను రషియా సేనలు స్వాధీనపరచుకొనినవనియు, జర్మని సేనలకు ఎక్కువగ నష్టము కలిగినదనియు ప్రకటింపబడినది. లెనిను గ్రాదురంగమున రషియనులు 39 ప్రదేశములందలి జర్మని సైనికనిర్మాణములను ధ్వంసమొనర్చిరి. 5 ఫిరంగికొట్లను రషియనులు స్వాధీనపరచుకొనిరి.

జర్మని ప్రకటనలు

బర్లిను, మార్చి 14:—

రషియాయుద్ధమునుగురించి జర్మని అధికారులు ఈ క్రింది ప్రకటన గావించిరి:—

కర్చి ద్వీపకల్పముపై రషియావారు జరిపిన దాడిని జర్మని సైనికులు భగ్నమొనర్చిరి. రషియావారి టాంకులకు విమానములకు ఎక్కువ నష్టము కలిగినది. ఇతర రంగములందు రషియాసేనలు ఎదిరించుచున్నవి.

యుద్ధక్రమము

లండను, మార్చి 14:—

లండనకు నేటిదినము వచ్చినవార్తలు రషియా యుద్ధమునకు సంబంధించిన వివరములను విశదపరచుట లేదు. కాని లియాజమ నగరమును నాలుగు మూలలనుండి ముట్టడించుటకై రషియనులు గావించుచున్న సన్నాహములు ఫలితమునకు వచ్చుచున్నవనియు, ఈ విధమున శత్రువ్యూహములో చిక్కుకొన్న జర్మనిసేనల కష్టములు నానాటికి అధికమగుచున్నవనియు స్పష్టమగుచున్నవి. రషియనులు ఉత్సాహముతోను, సాహసముతో యుద్ధము సాగించుచున్నారు.

దక్షిణమున రషియా సైనికసన్నాహములు మరింత సౌష్ఠవముగనున్నవి. ఈ ప్రాంతమున యుద్ధరంగములందలి రషియా సైనికులసంఖ్య ఉత్తర రంగములందలి సైనికులసంఖ్యకన్న అధికముగనున్నది.

జర్మనుల యుద్ధతంత్రము

జర్మనివారు నిర్మించుకొన్న సైనిక ముఖము భగ్నము కాకుండునట్లు వారు శత విధముల ప్రయత్నించుచున్నారు. ప్రతి గ్రామము ఒకకోటవలె సిద్ధపరుపబడుచున్నది. ప్రతిగ్రామములోను విరివిగ ఫిరంగిలు సైనిక నిర్మాణములు కనుపడుచున్నవి. చుట్టుపక్కలనుండు ప్రదేశములు శత్రువుల వశమైనను ఒక్కొక్క గ్రామమువందలి జర్మనీసైనికులు నిరాశాజనితమగు సాహసమును ప్రకటించుచు పోరాటము సాగించుచున్నారు.

నేలగనులు

టాంకులను ధ్వంసముచేయునట్టి నేలగనులను జర్మనులు అధికముగ ఉపయోగించుచున్నారు. ప్రతి గ్రామముచుట్టు ఇట్టి గనులుంచబడియుండుటచే టాంకుల సహాయముతో ఈగ్రామముల నెదిరించుట కష్టము, నష్టముతో కూడిన కార్యమగుచున్నది. ఈపరిస్థితులలో ఒక గ్రామమును స్వాధీన పరచుకొనుట యెంత కష్టమయిన కార్యమో ఊహించుకొన వచ్చును. కొన్నిగ్రామములను రషియనులు స్వాధీనపరచుకొనిరని ప్రతిదినమువచ్చు వార్తలలో ఇమిడియున్న రషియా సైనికుల సాహసత్యాగములను ఊహింపవలయునే గాని వర్ణింపవీలులేదు.

శత్రువుకు కలుగుచున్న అపారనష్టము

మాస్కో, మార్చి 14:—

ఇటీవల రషియాలో రషియా సేనల విజృంభణము ఫలితముగ జర్మనీవారు అంగబలమునందును, ఆయుధబలమునందును గొప్ప నష్టము పొందుచున్నారని స్పష్టమగుచున్నది. దక్షిణనైరృతి యుద్ధరంగములందు మార్చి 7 మొదలు 12 వ తేదీ వరకు జరిగిన యుద్ధమున శత్రువులవద్దనుండి రషియనులు ఈక్రింద వివరింపబడిన యుద్ధసామగ్రిని పట్టుకొనిరి.

ఫిరంగిలు 129, మరతుపాకీలు 394, తుపాకీలు 1485, ఫిరంగిసుండ్లు 20 వేలు, తోటాలు 30 లక్షలు హండు గ్రనేడులు 4 వేలు, నేలగనులు 22500, ఆయుధ సామగ్రికొట్లు 19, సుడ్లవరకుకొట్లు 12, ఆహార పదార్థములకొట్లు 14 విమానములు 63. ఈతేదీలమధ్య జరిగినయుద్ధములో ఒక వాయవ్యపు రంగమునందు మరణించిన గాయపడిన జర్మనిసైనికుల సంఖ్య 14 వేలు. ఖైదీలుగపట్టుబడినవారిసంఖ్య 569. రషియాసేనలచే పట్టుబడిన యుద్ధసామగ్రి గాక యుద్ధరంగములందు శత్రువులకు కలిగిన నష్టపు వివరములు ఈదినమ తెలుపబడినవి. టాంకులు 42, ఫిరంగులు 58, 142 మరతుపాకులు, ఆయుధసామగ్రికొట్లు 2 యుద్ధసామగ్రితో నిండిన 320 వాగన్లు, 250 లారీలు, కొన్ని రైల్వేవాగన్లుకూడ ధ్వంసమైనవి.

జర్మనుల 16 వ సేన

ఈనష్టములో ఎక్కువభాగము స్టారయా రషియా ప్రాంతమున నాల్గువైపుల ముట్టడింపబడిన 16 వ జర్మనిసేనకు సంబంధించినదనియే చెప్పవచ్చును. విమానములద్వారా ఈసేనకు సప్లైలు పంపుటకై జర్మనులు గావించుచున్న ప్రయత్నములన్నిటిని రషియనులు ధ్వంసమొనర్చుచున్నారు.

పండిత జవహర్లాలు నెహ్రూ

వర్కింగుకమిటీ సమావేశానికి వార్ధాప్రయాణం

అలహాబాదు, మార్చి 14:—

వార్ధాలో జరుగనున్న కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశానికి పండిత జవహర్లాలు గారు యీ ఉదయంవార్ధాబయలుదేరివెళ్లిరి.

ఆచార్య కృపాలినీ రేపుబయలుదేరెదరు.

మౌలానా అజదు మహాత్ముని చూచెను

వార్ధా, మార్చి 14:—

కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం అజదు నేడు గాంధిమహాత్ముని చూచి రాజకీయపరిస్థితులగూర్చి చర్చించినట్లు తెలియుచున్నది.

పురుషోత్తమదాసు టాండనగారు గూడా గాంధిమహాత్ముని దర్శించిరి.

సర్ రజాఅలీ భార్యావియోగం

కేప్‌టవున్, మార్చి 14:—

ఇక్కడ సర్ రజాఅలీగారి భార్య చనిపోయినది.

కాకినాడలో సాంబమూర్తిగారు

కాకినాడ, మార్చి 13:—

శ్రీ బులుసు సాంబమూర్తిగారు నిన్న కాకినాడ విచ్చేసిరి. ఈరోజు మధ్యాహ్నం కాంగ్రెసువర్కర్ల సమావేశములో శాంతిదళ నిర్మాణమును గురించి ప్రసంగించిరి.

(స్వ. వి.)





బిరుసువెండ్రుకల లొంగదీయుటకు
లైంజూస్, గ్లిసరిన్
పురుషుల ముస్తాబుకు మంచి లైంక్రీం
సువాసన :: బంగారు నుండదు
అన్ని స్టోర్లలోను దొరకును.
బెంగాలీ కెమికల్ వారి ప్రాడక్టు
మద్రాసు యేజంట్లు:—
యన్. దేశాయి గౌండర్ & కో,
41, బదర్ వీధి.

ఆటో దిల్‌బహార్
(రిజిష్టర్డు)
సమ్మోహనకరమైన పరిమళమున కిది ప్రశస్త మగు అత్తరు. ఇది మోగ్రా, మల్లెపూవుల నుండి తయారుచేయబడినది. "అత్తరులకు రాజు" అని సాధారణముగా దీనికి పేరు. వివిధసైజులలో దొరకును. డ్రాము అ. 12, ¼ బౌ॥ రు. 1.4; వి. పి. చార్జీలు వేరు.
రెండు అణాల పోస్టుబిళ్లకు మాదిరి అత్తరు ఉచితముగా పంపబడును.
సోల్ యేజంట్లు:
ఆంగ్లో యిండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి 2.

పెరంబూరు కాల్పులు

బహిరంగవిచారణ జరిపించాలి

మద్రాసు తమిళ కాంగ్రెసుసంఘ తీర్మానం

చెన్నపురి, మార్చి 14:—

మద్రాసుజిల్లా తమిళకాంగ్రెసు సంఘంవారు శ్రీ ఎస్. సత్యమూర్తిగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం సమావేశమై వెంటనే భారతీయుల పైన హైకోర్టుజడ్జిచే పెరంబూరు కాల్పుల కారణములను సంఘటనలకు విచారణ చేయించవలసినదని తీర్మానించిరి.

బకింగ్‌హాం కర్నాటిక్ మిల్లులలో జరిగిన విషాదసంఘటనకు అనుతాపమును తెలుపుచూ బాధితులకు సానుభూతిని తెలుపుచూ, సదరు మిల్లులను ప్రభుత్వము చేకొనవలెననియు, అందరు న్యాయనిర్ణయసంఘమువారి తీర్పుకు కట్టుబడి ఉండాలని, కార్మికులు అహింసవలంబించాలనీ తీర్మానించారు.

మద్రాసు మహాజనసభ కార్యకర్తగంవారు నిన్న సమావేశమై నిష్పాక్షికమైన బహిరంగ విచారణ జరిపించాలని తీర్మానించారు.

కార్మికుని అరెస్టు

కాల్పుల సంఘటనలో గాయపడిన సత్యారావు, మరిఇరువురు నిన్నసాయంత్రం ఆసుపత్రినుండి విడువబడిరి. సత్యారావును పోలీసులు అరెస్టుచేసిరి. కమిషనరు జామీనుకు అంగీకరించెను. గాయపడిన వారిలో ఒక హెడ్‌కాన్‌స్టేబిల్ గూడా ఆసుపత్రి నుండి పంపబడెను.

WANTED

WANTED ENGLISH KNOWing youngmen. Work as spare-time Salesmen. No experience necessary. Salary up to 100/- Samples Free, Box 341, C/o Andhra Patrika, Madras.

సుమత్రాలో యింకా యుద్ధము

రాజధాని శత్రువశమైనదా ?

టోకియో, మార్చి 14:—

సుమత్రా దీవికి ఉత్తర దిశగా "వే" అను ఒకచిన్న దీవి వున్నది. దానిని తమ సైన్యములు ఆక్రమించుకొనెనని జపాను అధికారులు ప్రకటించుచున్నారు.

సుమత్రా దీవి యొక్క రాజధాని యగు "మెడాన్" పట్టణమును గురువారము నాడు ఆక్రమించితిమని జపాను అధికారులు ప్రకటించిరి. కాని శుక్రవారము నాడు గూడ తమకు మెడాన్ యందలి తమప్రతినిధినుండి వార్తలు వచ్చినవని ఒకఅమెరికను రేడియో వార్తా సంఘమువారు తెలుపుచున్నారు.

బ్రిటెనుకు న్యూజిలాండు నావికులు

లండన్, మార్చి 14:—

రాయల్ నేవీలోను నాకాదళ విమానశాఖలోను, రాయల్ విమానశాఖలోను చేరుటకు యింకా కొంతమంది న్యూజిలాండు సైనికులు బ్రిటెను వచ్చిచేరిరి.

తమాషా—ఖులాసా!

❋ భావసంవారి ❋

ప్రపంచంలో మానవజాతి అనేక అద్భుత నూతన సిద్ధాంతములను కనిపెట్టి, అనేక యంత్ర తంత్రములను గ్రహించి, చాలా గొప్ప శాస్త్రజ్ఞానం సంపాదించి, అఖండమైన అభివృద్ధిలోకి వచ్చింది. రాజ్యపరిపాలనా పద్ధతిలో కూడా, ప్రజలను ప్రజలే పరిపాలించుకొనగల్గిన పద్ధతి ఒకటి కనిపెట్టి యున్నారు. ఈ రాజ్యాంగ తంత్రశాస్త్రంలో కూడా అనేక సిద్ధాంతాలు, అనేక పద్ధతులు కనిపెట్టి యున్నారు. సామ్రాజ్యవాదము, ధనికవాదము, సామ్యవాదము మొదలైనవి ఎన్నో బయలుదేరినాయి. ప్రభుత్వ వ్యవహారములలో ప్రజలకే ఎక్కువ పలుకుబడి ఉండవలెననేసిద్ధాంతంతో పరిపాలనాపద్ధతులు అంతకంతకూ నాగరికతజెంది మరింత సంస్కారం పొందుతూ ఉన్నవి. మానవ నాగరికత క్రమేణా ఈ విధంగా ప్రజాస్వాతంత్ర్యపద్ధతుల ననుసరించి వికసిస్తూ ఉంటే, హిట్లరువచ్చి ఈ కాలచక్రాన్ని, ఈ గడియారాన్ని వెనకకుతిప్పుతున్నాడు. తన దేశంలో ఉన్న ప్రజలకు అభిప్రాయ స్వాతంత్ర్యాలు అనేవి ఉండకూడదంటాడు. దేశమంతటా తనజాతీపార్టీతప్ప, ఇంకొక పార్టీ ఉండకూడదు. ప్రతికూలపక్షాన్ని హతం చేస్తాడు. తన శాసనసభలో ఉండే మెంబర్లందరూ నాజీపార్టీవారే. ఆ పార్టీకి తానే నాయకుడుగా సభలో కూర్చుండి, తీర్మానాలూ చర్చలూ అభిప్రాయభేదాలూ లేకుండా, విస్పన్నచెప్పింది వేదం అన్నట్లుగా, తాను ఏమాటచెప్పితే ఆ మాటనే సభవారందరూ శిరసావహించుచలెనని శాసించాడు. యావత్తు ప్రభుత్వ వ్యవహారశాఖలు తన యిష్టప్రకారం సాగుతూ ఉండాలి. తానే సర్వతంత్రస్వతంత్ర నిరంకుశాధికారియైనాడు. పూర్వకాలంలో ఏకఛత్రాధిపత్యం వహించిన చక్రవర్తుల రీతిగానూ, పూరుషులవలెనూ, ప్రభుత్వచక్రం తిప్పుతున్నాడు. లోకంలో ప్రజల యిష్టానుసారంగా ప్రజాక్షేమమును ప్రజాప్రతినిధులే నిర్ణయించుకొని ప్రజలే తమ్ముతాము స్వపరిపాలన చేసికొని సుఖంగా వర్ధిల్లుతూ ఉండవలెననే ప్రజాస్వాతంత్ర్య భావాలు ప్రపంచంలో నాగరికత వృద్ధియైన కొలదీ క్రమేణా వికసిస్తూ వున్న యీ సమయంలో, హిట్లరువచ్చి ప్రపంచ నాగరికతా చక్రాన్ని వెనుకకు తిప్పుతున్నాడు.

ప్రపంచ నాగరికతను రక్షించడం కొరకే బ్రిటిషువారు యుద్ధంచేస్తున్నామని అంటున్నారు. కాని నాకుకలిగిన సందేహమేమిటంటే, ప్రపంచనాగరికత పవ్వంగా, నిర్దుష్టంగా, నిష్కళంకంగా సాగుతున్న దైనట్లయితే, దానిని రక్షించవలసిన ఆగత్యం ఎందుకు కలుగుతుంది? దానికి ఈఆపత్తు ఎందుకు వస్తుంది? ఈ దురవస్థ ఎందుకు వస్తుంది? రాజాగారి శరీరం చాలా మంచి దార్ఢ్యగల తేజోవంతమైన శరీరమైనట్లయితే, రాజాగారికి రాచకురుపు ఎందుకు లేచింది? ఆయన ఆరోగ్యం కాపాడుకొనుటకొరకే, రాచపుండుకు ఆపరేషను చేయించుకొంటున్నారు. ఆరోగ్యం కాపాడుకొనడంకొరకే దేహానికి చికిత్స చేస్తున్నామని అంటారు. ఆరోగ్యం కాపాడుకొనడం అనేమాట అక్కడ సరిగా వర్తించదు. వ్యాధి రాకుండా చెయ్యడమే ఆరోగ్యం కాపాడుకొనడం అని సిద్ధాంతీకరించాలి. ఆనారోగ్యం ఏర్పడితేనే, చికిత్స చెయ్యడం సంభవిస్తుంది. కాబట్టి చికిత్స అనేది, దేహంలో ఏర్పడిన అనారోగ్యమును, వ్యాధిని పోగొట్టుటకోసం ఉద్దేశంచబడినదే గాని మరొకటికాదు. ప్రపంచనాగరికతను కాపాడుటకోసం ఈ యుద్ధం చేస్తున్నామనిన్నీ, అనేక అస్త్రశస్త్రములను ప్రయోగిస్తున్నామనిన్నీ మిత్రమండలివారు వాదిస్తున్నారు. ఇంత శస్త్రచికిత్స చెయ్యవలసిన అగత్యం యెందుకు కలిగింది? ప్రపంచనాగరికత కొక వ్యాధి ప్రవేశించింది. యింతకాలం నుంచీ, పాశ్చాత్యరాజ్యాలవారు, "మాకంటె నాగరికత పొందినజాతి వారెవరూ లేరు" అని బడాయిగా లోకమంతటా చాటించుకొన్నారు. కాని ఎప్పుడు ఏబ్రహ్మాండమైన యుద్ధవ్యాధి లోకానికి సంభవించినా, అయిరోపాఖండంలోనే బయలుదేరుతోంది. 1914 సం॥ మొదలు 1918 సం॥వరకు అయిరోపాసంగ్రామం జరిగింది వర్సేల్సు సంధిపత్రం వ్రాసుకొన్నారు. ఆసంగ్రామం అంతటితో చలబడింది అనుకొన్నాము. ఇక తిరిగి ఆటువంటి రాచకురుపు పుట్టదనుకున్నాము. కాని సరిగ్గా 20 సం॥లు గడిచినదనో లేదో తిరిగి రాచకురుపు లేచినట్లుగా, అంతకంటే దారుణమైన మహారణం ప్రారంభమైంది. ఈ విధంగా ఎప్పటికప్పుడు శస్త్రచికిత్స ఎన్నాళ్లుచేస్తారు? ఎప్పటికప్పుడు తాత్కాలికోపశమనం ఎన్నాళ్లు చేస్తే ఏమి లాభం? సామాన్యంగా మూడోసారి రాచకురుపులేస్తే, అది అంత్యదశకే వచ్చినదంటారు.

అసలు, ఇటువంటి రణాలు ఇటువంటి రాచకురుపులు సంభవించేది రాజులకే. ప్రభుత్వాధిపతులు లవలంబించే పద్ధతుల మూలంగానూ, వారిస్వవహారవిహార సంచారపద్ధతుల మూలంగాను ఇటువంటి రణాలు సంప్రాప్తమవుతాయి. భోగలాలసత్వంవల్ల శరీరం లోలోపలనుల్ల బారి, ఎముకబలంతగ్గిపోతుంది. సామ్రాజ్యం విస్తారమైనకొలదీ, సామ్రాట్టులకు భోగలాలసత్వం ఎక్కువవుతుంది.

అందుకనే గాంధి మహాత్ముడు యీ శస్త్రచికిత్సలవల్ల ప్రయోజనం లేదన్నాడు. మన వ్యాపార వ్యవహార విహారపద్ధతిని మార్చివేసి, భోగలాలసత్వం తగ్గించాలన్నాడు. రోజుకనూ రు మోటారు కార్లు తయారు చేసే పెద్ద ఫ్యాక్టరీలు ఉన్నంతకాలమూ, పోర్డు వంటి కోటీశ్వరులను కుబేరులను కావాలి అనే విపరీత ధనకాంక్ష వృద్ధిపొంది వెర్రితలలు వేస్తూ ఉంటుంది. ఆ ఫ్యాక్టరీల సరకులను పైదేశాలకు రవాణాచేసి అమ్ముకోవాలి. పైదేశాలలో వాళ్లు మనసరకుకొనేటట్లు చెయ్యాలి వాళ్లు సొంతస్వదేశీ సరకులు తయారుచేసుకోకుండా, మనసరకులే వాళ్లు కొనేటట్లుగా, వాళ్ళను మనచేతికింద అణగద్రొక్కి ఉంచాలి. మన ఫ్యాక్టరీలభాలు వృద్ధికావాలంటే, మనం అపార పారావార వ్యాపార పారీణులమై సముద్రాలన్నీ దాటి ఖండాంతరాలలో కూడా మన వ్యాపారం వ్యాపించాలి. సముద్రమార్గాలన్నీ నిరాఘాటంగా దాటిపోగలనౌకాదళంవృద్ధిచెయ్యాలి. ఈవిధంగా యంత్రాగారాభివృద్ధిమూలంగా, ధనకాంక్ష హెచ్చింది. వ్యాపారదురాశ హెచ్చింది. ఈ వ్యాపారాధిపత్యంకోసం పోటాపోటీలు హెచ్చి, సముద్రాధిపత్యం, సామ్రాజ్యాధిపత్యం, నిరంకుశాధికారం యివన్నీ అమలులోకి వచ్చాయి. వ్యాపార ధనికవర్గానిదే అధికారప్రాబల్యం - ఇంకా ప్రజాస్వాతంత్ర్యంఅనేది ప్రపంచంలో ఎట్లావృద్ధిపొంది ఎట్లా వికసిస్తుంది? కనుక, వేరుపురుగైన ఫ్యాక్టరీల వ్యామోహం పోతేనేగాని, ధనికవాదం, భోగలాలసత్వం అంతరించవని మహాత్ముడు చెప్పాడు. ఫ్యాక్టరీలను ఊడుపూపి, చేతిపనులను చేబట్టవలెనన్నాడు. మిల్లుబట్ట కట్టవద్దని చెప్పి, రాట్నం తిప్పక తిప్పండి అన్నాడు. "మరబియ్యం మానివేసి దంపుడు బియ్యం తింటే మీ శరీరం గుల్లబారదు ప్రపంచనాగరికతకు ఈ మహారణాలూ, దూరణాలూ సంభవించవు" అని చెప్పాడు. చేతిపనులుచేజారితే, మన నాగరికతా మన ఆత్మసంస్కారమూ దిగజారుతుందని చెప్పాడు. రాట్నం అనేది చేతిపనులకు అధిష్ఠాన దేవత. రాట్నం అంటే ప్రపంచ మహారణములను నివర్తింపజేసే రసరాట్టు. రాట్నం పల్లెవాసాలలో ఉండేదికాదు. పట్నవాసులను పల్లెకాపులునుగా చేస్తుంది. పట్నాలకూ పల్లెలకూ ముడిపెట్టే మంగళసూత్రాన్ని రాట్నం మీద తీయవచ్చునన్నాడు. ప్రపంచనాగరికతను రక్షించేపద్ధతి రాట్నంలో చూపించాడు, కర్మయోగియైన కరంచందుగాంధి - ఈ కొత్త వైద్యపద్ధతిలో నమ్మకం మనకు కలగాలి. ఈఖద్దరు వైద్యం బాగా పనిచేస్తుందిగాని, పట్టుదలగా దానిని సేవించాలి. ప్రకృతి చికిత్సలాగున, తొట్టిస్నానంలాగున నిదానంగా పనిచేస్తుంది.

ఖద్దరువచ్చిన ప్రారంభదినాలలో దానిని ధిక్కరించి రూపూపవలెనని మన రాజకీయనాయకులే, మనజస్టిసుపార్టివారే అనేక విధాల గవర్నమెంటుకు సాయంచేసారు. ఈరాజకీయ నాయకులొక్కరేకాదు. ఆఖరుకు చాకలివాళ్లు కూడా "అమ్మా! భారతమాతా! యీబండ ఖద్దరుచీరెలు మేము ఉతకలేము, బకకలేము! మా చేతులు విరిగిపోతున్నాయి" అని ఎదురుతిరిగి ధిక్కరించారు. ఈవిషయంలో యీ రజకులందరూ ఏకమై, కొందరిని నాయకులుగా ఏర్పరచుకొని ఖద్దరుద్యమానికి ప్రతికూలంగా ఆందోళనసాగిస్తే, ఈరాజకీయనాయకులందరూ (ఈ చాకలి ప్రముఖులందరూ) ప్రభుత్వపక్షంలో జస్టిసుపార్టితో చేతులు కలిపి చేరేవారు. రజకనాయకులందరూ బ్రాహ్మణేతరులనే కారణచేత సులభముగా వాళ్లను జస్టిసుపార్టీలో చేర్చుకొని, ఖద్దరు ఉద్యమాన్ని నాశనం చేయగలిగే వాళ్లు. కాని, "యీ రాజకీయనాయకులు మన ఖద్దరు బట్టలను ఉతికియివ్వవు" అని భీష్మిస్తే మన ఖద్దరు గతి ఏమిఅయ్యేదో! కాని, ఖద్దరు కట్టిన వాళ్లను లాలీలతో ఉతికి, ఆఖద్దరుద్యమాన్ని మరింత ప్రసిద్ధిలోకి వ్యాప్తిలోకి తెచ్చారు. అయినా స్వయంగా నూలు వడికి మన చేమగ్గాలమీద బట్టనేయించుకొన్నటువంటి మనం, మన ఖద్దరు బట్టలను మనమే ఉతుకుకొనడం ఉత్తమం. ఖద్దరు బట్టకు ఖద్దరు ఉతుకు ఉండవలెనని సిద్ధాంతీకరించి త్రిమాన్ రాజగోపాలాచారిగారు మద్రాసు ప్రధాన మంత్రి పదవిలోకి వచ్చినప్పుడు, ఆదర్శప్రాయంగా ఆయన బట్టలను ఆయనే ఉతుక్కొనేవాడు. ఉతుకలేతే తప్పేమిటి? చేంబరులేనుగారు చేపలు పట్టితే, మన రాజకీయ నాయకుడు రాజకీయనాయకుడు చెయ్యవలసిన పని చేసాడు గాని, చెయ్యకూడని పని చెయ్యలేదు. హింసాతత్వానికి అహింసాతత్వానికి రాజీ పద్ధతి చూపించానన్నాడు రాజాజీ. కాంగ్రెసుప్రభవారిది అహింసాధర్మసూత్రమే అయినా, దేశరక్షణకోసం హింసాధర్మసూత్రం అవలంబించాలని చెప్పి, ఆ సూత్రాన్ని యీ సూత్రాన్ని పడుగు పేకలాగున కలిపి నేతనేయగల ప్రజానేతగా తయారైనాడు రాజాజీ నాజీలకైనా జవాబు చెప్పగలడంటాడు యీ రాజీవజీరు రాజాజీ. మదరాసు గవర్నరుగారి ప్రధాన ప్రభుత్వకార్యదర్శియైన బ్రాకెన్బరీ గారికి కూడా కాంగ్రెసుమంత్రులు అధికారంలోనికి రాగానే ఖద్దరువస్త్రాలను సమర్పించారు. పాశ్చాత్యనాగరికతా వ్యాధి బాధలను తొలగించే "దివ్యౌషధం లీశ్వర సత్కృపసే గలిగె" అన్నట్లుగా, కాంగ్రెసు అశ్వినీదేవతలిచ్చిన కాయకల్పౌషధంగా చేతికిచ్చారు.



సాహితీవీథి :

రుక్మిణీ పరిణయము-తిమ్మయకవి

మహాకావ్య లక్షణములు

బులుసు - సూర్యప్రకాశశాస్త్రి

(1-2-42 తేది తరువాయి)

మూ॥ తేషాంతద్విక్రమంవీరాః, గదసంకర్షణాదయః, అమృష్యమాణా నారాచైః, జఘ్నుర్హయ గజాన్ రథాన్, పేతుః శిరాంశిరధినా, మశ్వాశ్చాంగిశ్చాంఘ్రిభి, సకుండలకిరీటాని, సోష్ణీషాణిచభూతిశః

10-54, 6-7,

ఈ మొదలు శ్లోకములవల్ల యథాతథముగ మూలమున యుద్ధము వర్ణితము. యీ యుద్ధప్రస్తావనలో తిమ్మకవి కొంతమార్పు చేసి తెలుగు ప్రబంధములంగల యుద్ధసామగ్రి నంతయు సమకూర్చినవాడు. మూలమునకంటె అధికముగా వర్ణితము, మూలాను సరణము కొంత విసర్జితము.

ఆ మహారణ దృశ్యమునుజూచి రుక్మిణి భయచకితమనస్కయై నాథుని వీక్షించగా శ్రీ కృష్ణుడు రుక్మిణిని యూరడించుచు ఆమె యనుగ్రహముండిన యిట్టి యుద్ధములెన్నియైన నవలీల జయించగలనని గంభీరముగా పలికినాడు. ఈ కులుకు పలుకులు మూలమున గానరావు. ప్రబంధమునకు వన్నె తెచ్చుటకయి కవిచే ప్రతిపాదితము.

"కావున నితాంత మగుచును దావకాళి
నవకృపాలోకనం బింతదవిలెనేని
పరబలంబులం జీకాకుఁబరచి ద్రుంతుఁ
జూడుము నాబాహుపౌరుషమస్మరణ నేఁడు"

అనినాడు. తదుపరి రుక్మియుద్ధ ప్రారంభమువరకుం గల కథలో కవి యుద్ధమునకు తగురీతి చమత్కారము జూపినాడు. యుద్ధవర్ణన చాల చమత్కారము. గదలమోదుచు, తూపులుగురులుగాగ గుప్పుచు, ఖడ్గములనటసుచు, వాడిబల్లెముల గ్రుమ్ముచు, జగత్తున కంతటికి భయోత్పాతంబు కలుగునట్లు రణము జేసిరి. ఇంతలో పాండ్రకునిచే వీరాలాపములు కృష్ణుని బాలక్రీడలు, నిందాపూర్వకముగా పలికించుచు కొంతకథను నడిపినాడు.

"గొల్ల మెఱుంగుబోండ్లనును గుబ్బలపోటులు గావుకేరనీ, బల్లెపువాండ్రపోట్లు ననబంతులవేటులుగావు వాడిశో, భిల్లుగదా ప్రహారములు బిత్తరి చూపులుగావుతూపులీ, ప్రల్లదమేలబాలనిడి ప్రాణమునిల్పకపొమ్ముగోపకా."

ఈ మొదలను వాక్యములచే ఈ కృష్ణుని యూహించుచు చమత్కారముగాయదునందనుని చర్యలు వింతలుగా నిరూపితములు.

పమ్మట రుక్మి యుద్ధప్రయత్నములు, యుద్ధము, భ్రాతృవధ చూడలేక రుక్మిణి కృష్ణునివేడుటయు మొదలను కథయంతయు విడచి నూత్నీకరించి తిమ్మకవి పలికినవాడు.

మూ॥ దృష్ట్వా భ్రాతృవధోద్యోగం, రుక్మిణీభయవిహ్వలా, పతిత్వాపాదయోర్భర్తు, రువాచ కరుణంసతీ, యోగీశ్వరాప్రమేయాత్మన్ దేవదేవ జగత్పతే, హంతుంశార్ఙ్గసికళ్యాణ, భ్రాతరం మేమహాభుజ.

పైలే నబద్ధ్వా తమసాధుకారిణం
పశ్యన్తుకీశం ప్రసభంక్రియాపయత్,
తావన్మమద్రుః పరసైన్యమద్భుతం,
యదుప్రవీరానలినీం యథాగజాః.

10-54, 32-33, 35,

ఈ భావములకు తగురీతి తిమ్మకవి గ్రంథమున కానరాదు. ఈ విషయమంతయు నొక శ్లోకాభిప్రాయమువలన రుక్మిణీ పమేతుడయి కృష్ణుడు స్వపురమున ప్రవేశించి విధ్యుక్తముగా వివాహమాడెనని తెలియుచున్నయది. ఈ యభిప్రాయమును కించిదధికముగా విపులీకరించినవాడు తిమ్మకవి.

"అంతట శంఖనూదితమినగ్రజ సోదర బంధుయుక్తుడై, సంతసమూని క్రమ్ముకొని సైన్యము లెల్లనుగొల్వ రుక్మిణీ కాంత వినోదజైత్రుల గన్నులపండువుగాగ జూచుచున్, వింత యొయారమొప్పగ బ్రవేశ మొనర్చెను ద్వారకాపురిన్"

ఈవిధముగ సపరివారముతో నూతన వధూసహితుడయి స్వపురంబు ప్రవేశించెను. ఈతరి ద్వారకాపురమునందలిశోభ వర్ణనాతీతము. నూతన పుణ్యదంపతుల జూచు వేడుకలచే పురస్త్రీలను అభివర్ణితము. పుర ప్రవేశము వెనుక తగు కార్యకలాపమంతయు జరుగగా మాతాపితరులకు గురుపురోహితులకు విద్యత్పరులకు తక్కుంగలవారలకు సంతానంద హృదయము కలవాడయి మైకుక్కలిడి విధ్యుక్తముగా పాణిగ్రహణము చేసికొనినవాడు. పై శ్లోకాభిప్రాయమునకు తగు పద్యము యీ తీరున చిత్రించిన వాడు.

"వినయగతి మ్రొక్కి వారిదీవనలుగాంచి
యంత విధ్యుక్త సరణి నయ్యవనినాథ
తనయ వెండ్లాడి ఘనతరోత్సవముమీర
దనరుచోనొకశుభముహూర్తమ్మునందు"

ఈ తీరున యథానుగుణముగా తిమ్మకవి వివాహవర్ణనము పూర్తిగావించినంత, సురత వర్ణనమునకు ముహూర్తము గావించి పర్యవేక్షించుచుండ యదునందనుడు కేళిగృహమునకు పవ్వళింపుకయి ప్రవేశించగా రుక్మిణి చేడియలు రుక్మిణిని తగురీతి నలంకరించి పడకటింటికి తీసుకు వెళ్లు సమయమున లోకాచారముగా యథాశ్రుతముగా, ప్రథమ సమాగమమునకు తగురీతుల యుక్తులను యుక్తి యుక్తములుగాను, సపరిహాసముగాను పలికికి. కేళీభవనము ప్రవేశపెట్టి వృద్ధ సువాసినులు ముగ్ధాంగు కలసి నూతన వధూవరులచే చందన తాంబూలాదికము లన్నియు యథాక్రమముగా జరిపి, కేళీ గృహమునుండి మెల్ల మెల్లగా నొకరివెంబడినొకరు చమత్కారముగా జారుచుండిరి.

(సశేషము)

ధైర్యము

శ్రీ బెల్లంకొండ చంద్రవౌళిశాస్త్రి

నేను తెలుగింటఁబుట్టిన కూననగుట—
అమృతమే నేను సేవించి—అమృతవాక్య
ములనె పల్కెడి భావసంపుటము నగుట
లేరు నాయంతవార లీ భారతమున.

నేను బుట్టిన తెలుగు మాగాణిగడ్డ
కవిమధూద్యాన కోకిలా గళమహాస్సు
ఆత్మబలిదాన వీరవరాగ్ర పీఠ
మచ్చనచ్చిత్రకాశువిహారపథము—

నేడు పరతంత్రజీవినే—నిన్న—రేపు
పరమస్వాతంత్ర్య సర్వాంధ్ర పరివృతుఁడను
అసలు ఆపాతమధురమౌ అమ్మచెంత
నాలు తెలుఁగన్న యదె పదివేలు నాకు.

త్రుప్పఁబట్టిన కత్తుల గొప్పలేల!
తేనెయూటలసంద్రమ్ము—తెలుగుతల్లి—
జాలులను దీర్చి—ప్రేమల కాలువలను
ద్రవ్యుకలము నాచే నుండ ధైర్యపడను!!

నీలిఁగిని తొగకన్నె వాలుఁజూపు
ప్రోథనాతుక గుండెనిబ్బరము మెరుపు
పొంకములు పోసికొన్నట్టి పూలవలపు
స్థాయిగూర్చిన బ్రతుకుతో ధైర్యపడదు!—

కలములోనున్న వ్రాతల వెలికిఁజలికి
గుండెలోనున్న భావాల పిండితీసి
బుర్రలోనున్న యోచన నట్టువంచి
త్రాగుదును కావ్యపాత్ర పద్యాలపాలు!—

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

మార్చి 16-వ తేదీ మొదలు మార్చి 22-వ తేదీవరకు వారఫలితాలు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన ప్రమాణములుగ నెంచరాదు.]

ధరలు

పట్టు, ఉన్ని, ప్రత్తి (బ్రోచ్)

పట్టు 5% వరకు మందము కావచ్చును ఉన్ని నిలచియుండును. ప్రత్తి (బ్రోచి) 19 వరకును మందముగాయుండి 20 నుండి క్రమేణా కొంతవరకు అభివృద్ధిగాంచును. పలుమారు ముగింపుధరలు తక్కువగా వుండును.

బంగారు

చెలామణి కొంత మందగించును.

వెండి

ఈలోహము ధర 100 లకు 0.8-0 వెలరు. 1-8-0 వరకు హెచ్చును.

వాటాలు

క్రిందటి వారముకన్న చలామణి హెచ్చుగాయుండును.

ధాన్యములు - ఆహారవస్తువులు

ధాన్యములు క్రిందటివారమువలెనే యుండును. ఆవిశెలు, పేరుశనగలు క్రిందటివారం కన్న కొంచెము హెచ్చువీలున్నది. ఆముదము విత్తనములు మిరపకాయలు నిలచియుండును. మసాల వస్తువులు, మధురాహారములు మధురఫలములు కొంచెము హెచ్చితగ్గును.

జ్యోతిషవిషయములు

17-3-42 చాంద్రమాన చిత్రభానునామ సంవత్సరం ప్రారంభము.

19-3-42. 2 గంటలకు ప్రయాణాదులకు వసతిగృహప్రవేశ, కుజ స్థానాదులకు అనుకూలము.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము)

ఈ వారంలో మీ ఆరోగ్య ఆర్థిక పరిస్థితులు సాధారణంగా యుంటవి. పెద్దపెట్టుబడులతో కూడిన వ్యాపారాదుల్లో జాగ్రత వహించవలసియుంటుంది. డబ్బు చేతిలోకి వస్తుంది కాని సద్దుకొనుటకు సంకటపడుతారు. ఉద్యోగ వ్యాపారాల్లో శ్రద్ధ హెచ్చుతుంది. సమయమున మిత్రులు ఆదుకోవడంవల్ల నూతన యత్నాలు చేయకలుగుతారు. నిరభ్యంతరంగా శుభకార్యాలు చేయకలుగుతారు. ప్రేమవిషయాలు కొంతవరకు అనుకూలం అవును.

వృషభం

(కృత్తిక 2, 3, 4 పాదాలు; రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ప్రయత్నలోపం ఏమీచేయరు. క్రూరగ్రహబలం ఎటుపోవుటకూ పాలుపోనీయదు. ఈవారంలో సమయంలో యత్నకార్యవిలంబం ఆటంకం కలుగటం వల్ల చాలా సంకటపడుతారు. అనవసర అపవాదాలకు లోనుకావడం కూడా అప్పుడప్పుడు ఉంటుంది. డబ్బు వ్యవహారాలనూ చేయిస్తూ, పరిష్కారాలను జాగ్రత్తగా జరుపవలసి యుంటుంది.

20-21 ఖర్చు హెచ్చు. పని తొందర. స్వల్ప అనారోగ్యం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు
ఆరుద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఈ వారంలో మీ భాగ్యరాజ్యాధిపులు వ్యయంలోయున్నా యత్నకార్యాలను కడుజాగ్రత్తతో జరుపుకోకలుగుతారు. ఖర్చుజాస్తిగానే యుంటుంది. తగుజాగ్రత్తతో పురోభివృద్ధికి అనుకూలించే యత్నంచేస్తారు. ఆరోగ్యంమాత్రం తృప్తికరంగా యుండదు. మిత్రసహాయానికి కనిపెట్టియుండవద్దు. ఉద్యోగ వ్యాపారాలు స్పెక్యులేషన్ సాధారణంగా నడుస్తవి. ప్రయాణంసాగదు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో ముఖ్యంగా 19 నుండి, వృత్తి ఉద్యోగవ్యాపారాలు చాలా తృప్తికరంగా నెరవేరడానికి, అధికారులతో సామరస్యం హెచ్చుడానికీ వీలున్నది. సదుపయోగవ్యవహారాలల్లో ప్రవేశం యుంటుంది స్వల్పజిత్తికి తగిలినా, అన్నిరంగాల్లో కూడా అనుకూలపరిస్థితులు ఏర్పడుతవి. కీర్తి ప్రతిష్ఠలు హెచ్చేయోగం ఉన్నది.

16, 17 కలవరం అనారోగ్యం 18 చిన్న ప్రయాణం, ఖర్చు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఎవరో! ఎప్పుడో! సహాయం చేస్తారని కనిపెట్టి యుండక ఈ వారంలో యత్నకార్య సాధనకు ప్రయత్నపడండి. వెనుక మేలుకలుగుతుంది. మీ వల్ల ఇదివరలో సహాయం పొందినవారెవరూ మీమాట తలపెట్టరు. ఆరోగ్యం అంత తృప్తికరంగా యుండదు. ఓర్పు తగ్గియుంటుంది కుటుంబపరిస్థితులు కొంత మనస్సుకు అలజడి కలిగించవచ్చు. చదువు బాగా సాగదు.

17, 18 చిన్నప్రయాణం తృప్తి ఆనందం.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు,
హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి వ్యాపారాల్లో ఏమీమార్పు చేయకుండా జరుపుకుంటే సాధారణంగా నెరవేరుతవి. నూతనయత్నం ఎక్కువ ఖర్చుతో కాని తృప్తికరంగా సాగదు. వాగ్వాదంలో మీకే గెలుపు కలుగుతుంది. విద్యార్థులకు విద్య బాగా సాగుతుంది. శుభ ఆహ్వానాలు వస్తవి ఇతరుల సలహాను లక్ష్యముచేయక ఆంతరాత్మ సూచించినట్లు ముందుకు సాగండి.

16-17 ఖర్చు హెచ్చు, అనారోగ్యము, 19 యత్నకార్యాల్లో జాగ్రత్త.

తుల

(చిత్త 3-4 పాదాలు,
స్వాతి, విశాఖ 1.2.3 పాదాలు)

ఈవారంలో మీరు మీకుటుంబ వృత్తి వ్యాపారాలు నిర్మొగమాటంగా జరుపుకోడం వల్ల అనేకమందితో కష్టూరం పడవలసి వస్తుంది. ఇంట్లో భార్యాబిడ్డల ఆరోగ్యం తృప్తికరంగాయుండదు అనేక చెడ్డతలంపులు మనస్సుకు వస్తవి. సహజ మనోధైర్యం తగ్గియుంటుంది. ఎంత శాంతంగా కాలం గడిపితే అంతమేలు. అన్నిరంగాల్లో జాగ్రత్తతో సంచరిస్తే మంచిది.

19-20 ప్రయాణంలో మనస్సు సరిగా యుండక పోవడం.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో మీవృత్తి వ్యాపారాలూ, ఉద్యోగమూ తృప్తికరంగా నడుస్తున్నవి. డబ్బుచేతికి వస్తుంది. అయితే విపరీత ఖర్చులవల్ల మనస్సు సంచలిస్తుంది. ఇతరుల నడవడికి జాగ్రత్తగా గమనించి పోవలసి యుంటుంది. నూతన యత్నాలు అనుకూలం అవుతవి. ఆరోగ్యం సాధారణంగా యుంటుంది. ఎటుపోవుటకూ వీలుకాని పరిస్థితులు ఏర్పడుతవి. నైపుణ్యముతో తప్పించుకో గలుగుతారు. 17, 18 ఖర్చు హెచ్చు. సంతోషం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ,
ఉత్తరాషాఢ 1 పాదం.)

ఈ వారములో 19, 20 వ తేదీలలో తప్ప అన్నిరంగాల్లో అనుకూలం ఏర్పడే యోగంయున్నది. ఆరోగ్య ఆర్థిక పరిస్థితులు తృప్తికరంగానే యుంటై. ఇతరులకు ఉపకరించడంలో ఏమాత్రమూ వెనుతీయరు. మీకు సహజంగా 'స్వార్థం' అనేది తక్కువ. 1 2.3 4.5 భావాధిపతులు ఆరవ ఇంట్లో ఉండడంవల్ల జరిగే పరిస్థితులు గమనించియుండండి.

19.20 బిడ్డల ఆరోగ్యచింత 17.18 విందు భోజనం.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4పాదాలు; శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు.)

స్వకార్యసాధనలో మీకు ఉండే ప్రజ్ఞ చాలామందికిలేదు. కాని ఇతరులకు నొప్పి కలగకుండా కార్యయత్నం జరుపుకోవడం చాలాకష్టము.

ఈవారంలో మీ గ్రహబలం బాగాయుండని త్వరపడకండి. చేతికివచ్చే డబ్బుచాలదు. మిత్రసమాశ్రయంవల్ల సర్దుబాటు కలుగుతుంది. వారిని లక్ష్యం చేయకపోవచ్చు. చదువు బాగా సాగుతుంది. వృత్తి వ్యాపారాల్లో ఆటంకం ఏమీ కలుగదు. శుభకార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతవి.

18,19 విశ్రాంతి బాధ్యత గల పనులు సాధించడం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పాదాలు,
శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

తగిలినకాలికే తగలడం సహజం. ఈ వారంలో మీ మనస్సు తృప్తికరంగా యుండకపోవడం, యత్నకార్యాల్లో ఆటంకం, వృత్తి, ఉద్యోగ వ్యాపారాల్లో అతృప్తి ఏర్పడుతవి. స్పెక్యులేషన్‌లో డబ్బుతగులుతుంది. అనవసర ఖర్చులకు లోనవుతారు. సుఖం యుండదు. వాహనసౌఖ్యం తగ్గియుంటుంది. ప్రయాణం తృప్తికరంగా సాగదు.

17, 18 ఖర్చు. స్వల్ప అనారోగ్యం.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో మీ ఉద్యోగ వ్యాపారాలు బాగా సాగుతవి. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగాయుంటుంది. ఆరోగ్యం బాగాయుంటుంది. శుభకార్యయత్నం చేస్తారు. మిత్రులకు సహాయం చేయకలుగుతారు. స్థిరాస్తి కుటుంబ వ్యవహారాలూ, కోర్టుపనులూ అనుకూలం అవుతవి.

17, 18 సుఖం, సంతోషం, 19, 20 ఖర్చు హెచ్చు.

గ్రామాలకు పోయేవారికి మహాత్ముని హితము

ఆంధ్రపత్రిక

సర్ స్టాఫర్డ్ క్రిప్సు రాయబారముపై ఆశలు

చిత్రభాను సంవత్సరము

పూర్వాపర సంవత్సర పర్యాలోచనము

విద్వాన్, కావ్యతీర్థ నుద్దులపల్లి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

మ. ఘనమై సౌఖ్యములన్, మహావిభవమై కల్మిన్, మహానంద వ
ర్ధనమై వాంఛిత కార్యసిద్ధుల, గళత్ర భ్రాతృ పుత్రాది శో
భనమై యభ్యుదయాప్తితోడ నవ భాస్వచ్చిత్ర భాన్వబ్దమో
మునుగాతన్ హరిరావు గన్ది యనయంబున్ మిమ్ము నాద్యంతమున్.

1942 మార్చి 16 వ తేది సోమవారముతో వృష సంవత్సరము గడచిపోయి 17 వ తేది మంగళవారమునుండి చిత్రభాను సంవత్సర మారంభ మగుచున్నది. అనుభవింపబడినది వృష, అనుభవింపవలసినది చిత్రభాను. కనుక గతవత్సర విషయానుభవ సంహారకము ఆగామి వత్సర ఫలానుభవమునకు చాల ముఖ్యము గనుక నించుక పర్యాలోచింతము.

వృష సంవత్సరమున శుభాధిపత్యములు 5 పాపాధిపత్యము లుండెను. చిత్రభానులో 6 పాపాధిపత్యములు, 3 శుభాధిపత్యములు గలవు. ఇందులో వృష సంలోలో రాజు శుభుడు, మంత్రి పాపుడు గానుండెను. చిత్రభానులో రాజు పాపుడు అంగారకుడు; మంత్రి శుభుడు చంద్రుడు. 5 పాపాధిపత్యములుండిన వృష సంలోను నడచిన నడకమన మెటుగనిదిగాదు. యుద్ధానలజ్వాలలు తీవ్రరూపము దాల్చినవి. క్షామడాంబరములు హెచ్చినవి. సంవత్సరము మొత్తముమీద కురియవలసిన వర్షములో నాల్గవపాలు గూడ కురియలేదు. సరియైన పంటలు లేవు. ధరలు హెచ్చు పెరిగినవి, పచ్చికఱవు వచ్చిపడినది, రోషిళ్లు ప్రారంభమైనవి. శాంతి కన్న అశాంతియే ప్రబలినది. ఒకేసమయంలో రెండు గ్రహణములు వచ్చుట అరిష్టసూచకమన్నట్లు భాద్రపదమాసములో చంద్రసూర్య గ్రహణములు రెండు వచ్చి వాని ఫలితమవి చూపినవి. దేశసామాన్యమున విశేషించిమారీ స్ఫోటకాది బాధ లంత ప్రబల లేదని చెప్పవచ్చును. వృష సం. లో రాజులు యుద్ధపరులై యుందురని చెప్పబడిన సంవత్సర ఫలము పంచాంగములలో దైవజ్ఞులు వ్రాసినట్లే నడచినది. వృష లో త్రిగ్రహ చాతుర్గ్రహ పంచగ్రహ షడ్గ్రహ కూటములు తటస్థించి యుండుటచే తన్మూలమున గలుగవలసిన అలజడి కలుగనే కలిగినది. దేశములో ఈర్ష్యాసూయాదులలో తగ్గిన దేదియు గాన్పింపదు. అధర్మ ప్రచారములు, అసత్య కల్పనలు ఒకదానికొకటి తీసిపోయినదిలేదు. మొత్తముమీద వృష సంలోను ప్రజాంతముగా జరిగిపోయినదని యనిపించుకొన లేకపోయినది.

చిత్రభాను పరిస్థితి

చిత్రభాను సంలో 6 పాపాధిపత్యము లు 3 శుభాధిపత్యములై అందులో రాజే పాపుడగుటవలన ఈ సంలోను నిరతికన్న ఒక చేయి మించునదే గాని తీసిపోనునది గాదని యూహింపనగును. పశుపాలకుడు యమునగుటవలన పశువుల విషయములో చడపాలు తగ్గియుండవు. ఈ సంవత్సరమునందును త్రిగ్రహ చతుర్గ్రహ పంచగ్రహ కూటములు రేకపోలేదు. గనుక యుద్ధాగ్నిజ్వాలలు చల్లారున ట్లగపడవు. ప్రజానాశనమును, రోగాద్యుపద్రవములును దప్పవు. అంతటను పస్యానుకూలముగా వర్షము గురియు నుయోగములు లేవు. గనుక ఖండవృష్టి చిత్తవృష్టి గనగవలసినట్లే కన్పడుచున్నది.

చిత్రభాను సంలో జ్యేష్ఠమధికమాసము. అధిక జ్యేష్ఠ బ 13 మొ. ఒకమాసము గురుమౌఢ్యము, ఆశ్వ, బ 1 మొ. 2½ మాసములు శుక్రమౌఢ్యము. ఈసంవత్సరమున మనకు గాన్పించు గ్రహణము లేమీలేవు. వైశాఖ బ 10 ఆదిత్య, న సరస్వతీనదీపుష్కరము. ఆర్ద్రాప్రవేశము రాత్రిపూట వచ్చుటచే నిది కొంత శుభప్రదము.

సంవత్సరాది పండుగ

సంవత్సరమున కాది దినము సంవత్సరాది. ఇదిపండుగదినము. ప్రతిమతస్థులకును ఎన్నడో యొకదిన మీపండుగ యుండనేయుండును. చైత్రశుక్ల ప్రతిపత్తులో బ్రహ్మసృష్టి పూర్తి యగుటచే నాటినుండియే సంవత్సరాదిప్రారంభమని బ్రహ్మపురాణములో జెప్పబడినది.

మానవ్యవస్థ

వింధ్య పర్వతమునకును, శేషాచలమునకును (తిరుపతికిని) మధ్యనుండు దేశమునకు (మనకు) చాంద్రమానము. శేషాచల దక్షిణ దేశమునకు సౌరమానము. వింధ్య కుత్తర దేశమునకు బార్హస్పత్య మానము. చాంద్ర సౌర మానములతో నీవత్సరము చిత్రభాను. బార్హస్పత్య మానముతో జయనామ సంవత్సరము. అంతటను కర్మాచరణ సంకల్పాదులకు ఋతుమానమే ముఖ్యము. మేష సంక్రమణమే దాక్షిణాత్యులకు సంవత్సరాదిగనుక వారికి ఏప్రిల్ 13 వ తేది సౌరసంవత్సరాది.

వత్సరాది కృత్యములు

వత్సరాదినాడు వేడుకగా జరిపిన సంవత్సర మంతయు నట్లే జరుగునను మర్యాదను బట్టి నాటి దినమందు గొన్ని నక్కృత్యములు చేయవలసినవిగా జెప్పబడినవి. బంధువులతో గూడి మంగళ స్నానము, నూతన వస్త్రధారణము, భగవల్సేవ, విజయధ్వజారోపణము, నింబకుసుమ (వేపపువ్వు) భక్షణము, పంచాంగ శ్రవణము, ప్రసాదానము (చలిపందిరి పెట్టుట) త్రిరాము నవరాత్రారంభము మున్నగునవి కర్తవ్యములు.

నింబకుసుమభక్షణము సౌఖ్యదాయకము, పంచాంగ శ్రవణమువలన ఆసంవత్సరములోని మంచి చెడ్డలు తెలియబడును గాన ముందుగా జాగ్రత్తపడుట కవకాశము. చలిపందిరి పెట్టుటవలన భూతశాంతి. ఏ కార్యమునకేని యైహికాముష్మిక ఫల ముండనే యున్నది. కనుక నెల్లరు కర్తవ్యమును నిర్వహించి శాస్త్రోక్తఫలము నందుదురు గాక.



గుంటూరులో 'రాయలసీమ దినోత్సవము' నందు గుంటూరుకళాశాలలో చదువుచున్న రాయలసీమవిద్యార్థులు తాడిపత్రి తీర్మానముతో యేకీభవించక, ఆంధ్రరాష్ట్రనిర్మాణము, రాయలసీమ అభివృద్ధికి అత్యంత అవశ్యకమను తీర్మానము యేకగ్రీవముగా ఆమోదించుట. ఇందులో కుర్చీలో మధ్యను గూర్చున్నవారు త్రియంతులు పరిగి హనుమంతరావు బి. ఏ, బి. వెంకటరత్నం బి. ఎ. (రాయలసీమహాస్టలు వార్డన్)

సర్ స్టాఫర్డు క్రిప్సు రాయబారము

ప్రపంచ పత్రికల సుముఖత్వం

క్రిప్సు సామర్థ్యమునందు నమ్మకము

న్యూయార్కు, మార్చి 14:—

అమెరికా పత్రికలన్నియు భారతదేశము విషయమై సంపాదకీయ వ్యాసములు వ్రాసినవి. పత్రికలు ఈ క్రిందివిషయములు స్పష్టపరిచినవి. సర్ స్టాఫర్డుక్రిప్సుగారు సమర్థుడు. కీర్తి ప్రతిష్టలు కలవాడు కనుక భారతదేశ సమస్యను ఆయన పరిష్కరింపగలిగినట్లు మరెవ్వరు పరిష్కరింపజాలరు. (2) సమస్య చాలక్లిష్టమైనదని పత్రికలు వ్రాయుచున్నవి. (3) ఈ సమస్య ఒక్క బ్రిటెను భారతదేశములకు మాత్రమే సంబంధించినదికాదు. మిత్రమండలికి, ముఖ్యముగా అమెరికాకు సంబంధించి యున్నది. అమెరికావారు గైకొనవలసిన చర్య విషయమై పత్రికలు సూచన లేమియు చేయలేదు. ఇష్టమువచ్చినట్లు చేయుటకు సర్ స్టాఫర్డు క్రిప్సుకు విశేషాధికారము లుండియుండునని చాల పత్రికలు ఆశించెను; నమ్మకము వెలిబుచ్చెను.

ఈవినింగు న్యూస్

భారతదేశ సమస్యను సర్ స్టాఫర్డు క్రిప్సుగారు పరిష్కరింప గలుగుచో, ఈ యుద్ధ సమయపు రాజ్యాంగ వేత్తలలో ఆయన అగ్రగణ్యుడుగా వెలయగలడు అని న్యూయార్కు ఈ వినింగు న్యూస్ పత్రిక వ్రాయుచున్నది.

హార్టుఫర్డు కోరాంటు

హార్టుఫర్డుకోరాంటు పత్రిక గురువారము నాడు ఈ క్రింది విధముగా వ్రాసెను:—

భారతదేశమునుండి జపానుపై పోటు గావింపవలసి యుండుటచేత ఈ యుద్ధమునందు భారతదేశము చాల ప్రాముఖ్యము వహించుచున్నదని చర్చిలు చెప్పియుండెను. భారతదేశ సమస్యలను పరిష్కరించుటకును, వెలుపలినుండివచ్చు శత్రువులను పారద్రోలుటకును తీవ్రమగు ప్రయత్నము లవసరమై యున్నవి. ఇంతవరకు ఈ సమస్యల నెదుర్కొనుటకు గైకొన్నచర్యలు చాల మందముగా నుండెను."

స్ప్రింగ్ ఫీల్డు రిపబ్లికను

స్ప్రింగ్ ఫీల్డు రిపబ్లికనుపత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

బ్రిటిష్ ప్రభుత్వమువారి సూచనలు సంతృప్తికరమగు పరిష్కారమునకు సాధనభూతములని నమ్మినగాని, సర్ స్టాఫర్డు క్రిప్సు వంటి తీవ్రవాది భారతదేశనాయకులతో రాజబారమునకు పూనికొనియుండడు

టాయివిల్లీ కోరియర్ జర్నల్

పండిత నెహ్రూగారికి విప్లవోద్యమముల యందు ఉత్సాహము మెండు బ్రిటిషువారి యుద్ధములో పోరాడవలసినదని బ్రిటిష్‌వారు భారతీయులను కోరుచున్నట్లు ఆయన భ్రమపడుచున్నాడు. ఇట్టి నెహ్రూగారిని మిత్రమండలి పక్షమునకు త్రిప్పగలుగుచో హేతువాదమునకును స్వాతంత్ర్యమునకును సర్ స్టాఫర్డు క్రిప్సుగారు గొప్పవిజయము చేకూర్చినవాడగును.

ఇండియాకు స్వాతంత్ర్యము లభించు సమయము వచ్చినది

టర్కీ ప్రముఖుని వ్యాఖ్య

ఇస్టంబూల్, మార్చి 14:—

సర్ స్టాఫర్డు క్రిప్సు రాయబారము విషయమై 'ఎనీసబా' పత్రికలో సుప్రసిద్ధ టర్కీ పార్లమెంటుసభ్యుడు యాల్చినగా రిట్లు వ్రాయుచున్నాడు:—

భారతదేశమునకు స్వాతంత్ర్యము లభించు సమయంవచ్చినది. హిందువుల సరసత్వము వల్లను, బ్రిటిష్ రాజకీయవేత్తల వివేకమువలనను ఒడంబడికకుదురునని ఆశింపదగియున్నది.

శాంతిదూత

బాగ్దాద్ పత్రికల వ్యాఖ్యలు

బాగ్దాద్, మార్చి 13:—

సర్ స్టాఫర్డుక్రిప్సు భారతదేశమునకు పంపు సూచనకు బాగ్దాదుపత్రికలు చాలా సంతోషించుచున్నవి.

అల్ అక్బర్ పత్రిక యిట్లువ్రాయుచున్నది:—

భారతదేశముయెడల బ్రిటను సద్భావము కలిగియున్నదని సర్ స్టాఫర్డుక్రిప్సు నియామకమువలన స్పష్టమగుచున్నది. సర్ స్టాఫర్డు శాంతిదూత. బ్రిటనుకు భారతదేశమునకు మిత్రభావము కలుగజేయగలవాడు. సర్ స్టాఫర్డుక్రిప్సు పూర్వచరిత్ర, ఆయన చేసిన మహాత్కార్యములు అందరికి తెలిసియే యున్నవి. కనుక భారతదేశములో ఆయన సాధింపగల పనికై ప్రపంచమంతయు వేచియున్నది. అతనిపై పెట్టిన బాధ్యతను ఆయన నెరవేర్చుననుటకాధారము లేదు బ్రిటెను తలపెట్టిన ఈ మహాత్కార్యమును ప్రపంచమంతయు కనిపెట్టియున్నది. ప్రజాప్రతినిధి రాజ్యములు ప్రపంచమునకు చేయుచున్న మేలుకును అక్షరాజ్యములు చేయుచున్న అనర్థమునకును భేదము ఈ నియామకము వలన స్పష్టమగుచున్నది. అక్షరాజ్యముల వారు ప్రపంచప్రజలను అణచివేసి, బానిసప్రాయులుగా నుంచుచున్నారు. ప్రజాప్రతినిధి రాజ్యములు అభివృద్ధికై ప్రయత్నించుచున్నారు. ఈవిషయము సర్ స్టాఫర్డుక్రిప్సు నియామకమువలన నిర్ధారణయగుచున్నది.

స్వాతంత్ర్యమునందు బ్రిటిష్‌వారి ప్రీతి

అల్ అహ్వాలు యిట్లు వ్రాయుచున్నది:—

ఇతరజాతుల స్వాతంత్ర్యము యెడలను, యోగక్షేమము యెడలను బ్రిటిష్‌వారు చాల శ్రద్ధవహించుచున్నారు. అక్షరాజ్యములు యితర దేశములవారిని కష్టపెట్టుచున్నారు. సర్ స్టాఫర్డుక్రిప్సుగారి నియామకము ఈ విషయమును స్పష్టము చేయుచున్నది. ప్రజాప్రతినిధిప్రభుత్వములవారి వ్యాయబుద్ధికి, స్వాతంత్ర్యబుద్ధికిని, అక్షరాజ్యముల అన్యాయబుద్ధికి, క్రూరబుద్ధికి యిదియే భేదము."

క్రిప్సు ప్రయత్నము ఫలింపవలెను వాంఛ

చీనా పత్రిక వ్యాఖ్య

బొంబాయి, మార్చి 14:—

టాకంగ్‌పో పత్రిక సర్ స్టాఫర్డుక్రిప్సు రాయబారము విషయమై ఈక్రింది విధముగా వ్యాఖ్యానము చేసెనని చంకింగు రేడియో తెలుపుచున్నది:—

భారతదేశసమస్యలను పరిష్కరించుట చాల ముఖ్యము. భారతదేశమునకు అర్హమైన రాజకీయ ప్రతిపత్తి యొసంగవలెనని చీనావారందరు కోరుచున్నారు. ఐనను, జనరల్ చాంకైషేకుగారు గ్రహించినట్లు ఈవిషయము బ్రిటిషువారికిని, భారతప్రజలకును సంబంధించినది. రెండుదేశముల వారికి హితులగుటచే చీనావారి విషయమున సలహామాత్ర మివ్వదగుదురు. యుద్ధము ప్రారంభమైనప్పటినుండియు, యుద్ధసామగ్రి ఉత్పత్తియందు భారతదేశమున చాల అభివృద్ధిజరిగెను. లోహముల ఉత్పత్తి హెచ్చెను. క్రొత్త ఫాక్టరీలు, మందుగుండు, ఆయుధ నిర్మాణ ఫాక్టరీలు చాల నెలకొల్పబడెను. అమెరికావారి ధనముతో, బ్రిటెను సహాయముతో, 10లక్షల సైనికులనుండి 1 కోటి సైనికులవరకు భారతదేశము ఆయుధపరికరములు మున్నగువానిని సప్లయి చేయగలుగును. సర్ స్టాఫర్డు క్రిప్సు ప్రయత్నము జయమగునని ఆశించుచున్నాము. ఆయన ప్రయత్నము ఫలింపవలెనని చీనా హృదయపూర్వకముగా కోరుచున్నది.

* * * *

సంస్థానాధిపతుల ఉపసంఘం

క్రిప్సుయెదుట అభిప్రాయము తెలుపనుండుట

న్యూఢిల్లీ, మార్చి 14:—

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు భారతదేశమునకు వచ్చునప్పుడు, ఆయనయెదుట తమ అభిప్రాయమును ప్రకటించుటకు నరేంద్రమండలి వారెట్టిపద్ధతి నవలంబింపవలెనో సోమవారమునాడు నరేంద్ర మండలి సభలో చర్చకువచ్చును. భారతరాజ్యాంగాభివృద్ధివిషయమున సంస్థానముల అభిప్రాయము తెలుపుటకు 5 గురు సంస్థానాధిపతులు 3 గురు మంత్రులు, వెరసి 8 మందితోగూడిన ఒక ఉపసంఘ మేర్పరుపవలెనని సంస్థానమంత్రులు కొందరు సూచించుచున్నారు.

ప్రస్తుత అవకాశము గోల్పోవరాదు

పంజాబుమంత్రి ఉద్బోధము

లాహోరు, మార్చి 14:—

సర్ స్టాఫర్డుక్రిప్సుగారి రాక విషయమై వ్యాఖ్యానము గావించుచు పంజాబులో రెవెన్యూమంత్రియగు గోకులచాయితరామ్ గారిట్లు చెప్పుచున్నారు:—

ప్రస్తుత అవకాశము గోల్పోయినచో భారతదేశమునకు అధఃపతనము కలుగునను విషయమును భారతీయులు గ్రహింపవలసియున్నది. ప్రస్తుత సమయమున హిందూ మహమ్మదీయ విభేదములను కాంగ్రెస్ లీగు విభేదములను తమజాతి భేదములను పెట్టుకొనరాదు. 40 కోట్ల భారతీయుల క్షేమమును విచారింపవలసియున్నది. చాల కాలమునుండియు మన దేశము విదేశపరిపాలనవలన కష్టములను పొందెను. ఇప్పుడు మనము తప్పు నిర్ణయము గావించితిమా యికమీదటనూ మనము విదేశస్థులక్రింద, ఇప్పటికంటె క్రూరులనువారి కౌలిక్రింద నలగవలసివచ్చును. సంకుచితభేదములను పెట్టుకొని ఉదారమగు పరిష్కారమునకు అడ్డులేనలరాదు. ముందు సంక్రమించు అధికారములో మాకింత అధికారము కావలెను. మాకంత అధికారము కావలెనని మనము కీచులాడుకొందుముగాక! ఈ కీచులాడుటవలన అసలు అధికారమే మనకు సంక్రమింపక పోవచ్చును. మనము గాఢముగా వాంఛించు స్వాతంత్ర్య స్థాపనమునకై మనలో మనము తోడ్పడవలెను. బ్రిటెనుకుగూడ తోడ్పడవలెను. మన పరస్పర అవిశ్వాసములవలనను, కీచులాడుటవలనను ఈస్వాతంత్ర్యమునకు మనము భంగము కలిగించుచున్నాము సద్భావము కలిగియుండుచో మన విభేదములు స్వల్పములని స్పష్టము కాగలదు.

భారతదేశసమస్య ఈక్రింది పద్ధతులమీద పరిష్కారము చేయదగును:—

1. యుద్ధానంతరము భారతదేశము ఇండో-బ్రిటిష్ నానాజాతిసమితిలో స్వతంత్ర సమాన భాగస్వామియగునని బ్రిటిషు ప్రభుత్వమువారు నిర్ద్వంద్వముగా, హృదయపూర్వకముగా ప్రకటన గావింపవలెను.

2 ఇంతకాలములో భారతదేశమున కీ ప్రతిపత్తి సమకూర్చెదమని కాల నిర్ణయము చేయవలెను.

3. ఈ ప్రతిపత్తిపై నాధారపడు రాజ్యాంగవిధానమును భారతీయులే తయారుగ చేయవలెను. దీనిని అమలు చేయుటమాత్రము బ్రిటిష్ పార్లమెంటువారి కర్తవ్యమైయుండును.

4. ఏ ముఖ్యవిషయములలోనైనను ఒడంబడిక కుదరనిచో, వానిని నిష్పాక్షిక అంతర్జాతీయబోర్డు నిర్ణయమునకు వదలివేయవలెను.

5 ఇప్పటికిని, నూతన రాజ్యాంగ విధానము అమలులోనికి వచ్చుటకును, మధ్యదేశ పరిపాలనము భారతీయులతోకూడిన కార్యవర్గము చేతులలో నుండవలెను. యుద్ధకాలమున రాజప్రతినిధికి ఎట్టి సూచనైనను నిరాకరించు అధికార ముండవలెను.

6. ప్రభుత్వము శాసనసభకు బాధ్యత వహింపవలెనను కోర్కెను వదలివేయవలెను. ఇదివర కెన్నడు కనివిని యెరుగని యుద్ధము జరుగుచుండగా యిట్టిబాధ్యత శీఘ్రనిర్ణయమునకు ఆటంకముగా నుండును. యుద్ధ ప్రయత్నమును తీవ్రముగా కొనసాగించుటకుగూడ ఆటంకముగా నుండును.

(అ. ప్రె.)

నరేంద్రమండలి స్థాయిసంఘ సభ

చిత్తుతీర్మానములపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 14:—

నేడు నరేంద్రమండలి స్థాయిసంఘసభ చాలకాలము జరిగెను. సోమవారము సభలో ప్రతిపాదింపవలసిన తీర్మానములను సభవారు చర్చించుచుండిరి. వీనిలో మొదటి తీర్మానము సర్ స్టాఫర్డు క్రిప్సుగారిని ఆహ్వానించునదై యున్నది. సంస్థానాధిపతుల ప్రత్యేక రక్షణలకు, సంఘులవలన చేకూరిన ప్రత్యేక బాధ్యతలకు ఆటంకము లేకుండ సర్ స్టాఫర్డుక్రిప్సుగారికి పూర్తిగా తోడ్పడుటకు తీర్మానము ఉద్దేశించుచున్నది. సంధిపత్రములను గౌరవించుమని చెప్పినందుకు తీర్మానము బ్రిటిషు ప్రభుత్వమువారికి కృతజ్ఞత తెలుపుచున్నది.

సార్వభౌమునివిడల సంస్థానాధిపతుల భక్తిని తెలుపుటకు రెండవతీర్మాన ముద్దేశించుచున్నది. యుద్ధములో సంస్థానాధిపతులు సంపూర్ణముగా తోడ్పడెదరని తీర్మానము తెలుపుచున్నది.

రాజప్రతినిధి సభను ప్రారంభించును. తరువాత నరేంద్ర మండలి అధ్యక్షుడుపన్యసించును. (అ. ప్రె.)

రష్యాలో అమెరికను రాయబారి

సమాలోచనకై ఆహ్వానించుట

వాషింగ్టన్, మార్చి 14:—

క్రొత్తగా రష్యాదేశమునందు రాయబారిగా నియమింపబడిన అడ్మిరల్ స్టార్డ్లీగారిని సమాలోచనకై ప్రెసిడెంటు రూజవెల్టు ఆహ్వానించెను.

ఫోర్టుకు పోవువారు గమనించదగినది

(8)

ప్రభుత్వ ప్రకటన

మదరాసు, మార్చి 15:—

మద్రాసు ప్రభుత్వంవారీక్రింది ప్రకటనను గావించుచున్నారు.

(1) భారతరక్షణ నిబంధనలు 3 వ ధనక్రింద మద్రాసు ఫోర్టు అధికారముక్రింద నున్న ప్రదేశమంతయు కూడా ఈ మార్చి 15 వ తేదీనుండి రక్షణస్థలముగ ప్రకటింపబడి రాజోవు గెజెటులో ప్రచురించుటకు నిశ్చయించబడినది.

(2) ఇప్పుడు ఫోర్టులోకి పోవుటకు ప్యాసులున్నవారంతా 1942 మార్చి 25 వ తేదీన క్రొత్తవిచ్చేటరకు వాడుకోవచ్చును. సెక్రటేరియటుకు పోవటానికి సంబంధించి నంతవరకు పబ్లిక్ డిపార్టుమెంటు అడిషనల్ సెక్రటరీకి వ్రాసుకోవచ్చును.

(3) ప్యాసులులేనివారు సముద్రమైపున్న సింహద్వారముండాతాత్కాలిక అనుమతినిపొంది రావలెను. పర్మిట్లు తీసుకొనేందుకు పొందేలోపున పూర్వాపేందుకు ఒక గది ఏర్పాటు చేయబడినది.

డెటిన్యూ విడుదల

లక్నో, మార్చి 14:—

సర్ వజీర్ హాసన్‌గారి కుమార్డు లక్నో జెయిలులో డెటిన్యూగఉన్న సాజర్ జహీర్ కింగ్ చార్జీ ఆసుపత్రిలో చికిత్సనొందుచున్నాడు. అతడు ఎట్టివరతులు లేక నేడు విడుదల చేయబడెను.

గ్రామవాసం

(11)

పట్నాలెందుకు విడిచిపోవలెను?

గాంధిమహాత్ముని సలహా

అహమ్మదాబాదు, మార్చి 15:—

నేడు హరిజనులలో గాంధిమహాత్ముడు పట్నాలువిడిచి యెందుకు పోవలెనో వివరిస్తూ గ్రామాలకు పోయినవారి విధి యెటువంటిదో యీ క్రిందివిధంగా ఒకవ్యాసమున వ్రాసిరి:—

"నేనీమధ్య పట్నాలలో ఉండవలసినపని లేనివారిని, అక్కడ ఉండతగని వారిని, ఉండటానికి యిష్టంలేనివారిని పట్నాలువిడిచి పోవలసిందిగా యిచ్చిన సలహామీద నా అభిప్రాయాలు వివరంగా తెలుపవలెనని ఒకవిలేఖరి అడుగుతున్నాడు. ఎవరైనా గానీ తమకిష్టములేకుండే ఉండనే ఉండరు. అయితే యేదైనా దాడిజరిగేటట్లయితే పోట్లాడలేనివారం తా పట్టణరక్షణానికి భారమే అయిపోయెదరు. శత్రువునుదాడి రాకుండా ఆరికట్టటానికి పూర్తిగా ఆ రక్షణపనులనే చేస్తూ ఉండవలెను. ఆ పనులు చేసేవారి దృష్టి యింకోదానిమీదికిపోరాదు. సైనికదృష్టితో చూస్తే యీ విధంగా చెప్పవలసి ఉంటుంది.

అయితే మానవకారుణ్య కారణాలచేత సైతేనేమి రాజకీయ కారణాలచేతనైతేనేమి యుద్ధంగద్దనే వారున్ను ఉన్నారు. వారున్ను ఉండి చికాకు కలిగించాలంటే తప్పు ఉండనక్కరలేదు. వారు పట్నాలు విడిచి రావలసిందే. ఇకను శత్రుదాడివస్తే యేమిచేయాలో తెలియనివారుకలరు. వారున్ను అంతా ఖాళీచేసిపోవలసిందే నేను అభిప్రాయాలు చెప్పేటప్పుడు వీటికి యుద్ధంకూడదనే నా అభిప్రాయాలకు సంబంధం యేమిన్నీ లేదని తెలుసుకోవలెను. ఎందుచేతనంటే యీ విషయములో సైనికకారణాలచేత యెంతవరకు అవిరంగా ఖాళీచేయటం అవసరమని చెపుతున్నామో యుద్ధంకూడదని చెప్పేవారు కూడా అంతవరకు ఒప్పుకుంటారు.

ఇకను పట్నాలను ఖాళీచేసి గ్రామాలకు పోయినవారు పోనున్నవారు యేమిచేయాలనే అంశము ముఖ్యమైంది. వారు సాధ్యమైనంతవరకు గ్రామజీవితాన్ని చేస్తామని ఆవిధమైన మనస్సుతోనే పోవలెను. అక్కడ పట్నాలలోని సౌకర్యాలు కలగవు. అక్కడ భోగాలను కట్టలేరు. గ్రామాలకు నివాసశక్తితో పోవలెను. అక్కడి ప్రజల ఆర్థికపరిస్థితులు యితరములను తెలుసుకొని వాటిని బాగుచేయవలెను. అంటే లేనివారికి విచ్చుపెట్టికొందు. గ్రామీయులకు యెప్పుడున్ను యేదోపని ఉండేటట్లు యేర్పాటు చేయవలెను అంటే నిర్మాణ కార్యక్రమం గ్రామాలలో పాటించేట్లు చేయవలెను. ఆవిధంగా వారు గ్రామములతో యేకంకాగలరు. ఆర్థిక, సాంఘిక, ఆరోగ్య, రాజకీయ పునర్నిర్మాణ కార్యక్రమమును ఒకపద్ధతిలో నడిపే సహకార సంఘంగా పనిచేయవచ్చును. ముఖ్యంగా యీ క్రొత్తగా వచ్చినవారు లూటీలు, దోపిళ్లు జరక్కుండా చేయవచ్చు. అందుకు చాలా శక్తి నుపయోగించవలెను. అహింసామార్గము ఉండనే ఉంది. అది చేతకాకపోతే గ్రామీయుల సహాయంతో దొంగలను బందిపోటు దారులను యెదుర్కొటానికి ఆయుధాలతోనైనా రక్షణకు సిద్ధంగా యేర్పాటు చేయవలెను. ఈ పనిని మనకుగాను ప్రభుత్వంవారు చేస్తారేమోనని చాలాకాలం చూచినాము. దొంగతనాలనేవారు లేకుండా చేస్తారనుటే అదిన్నీ జరగలేదు. ప్రభుత్వంవారు యిప్పటి క్లిష్టపరిస్థితులలో యేమిన్నీ చేయలేరు. అందుచేత పట్నాల నుంచి గ్రామాలకు పోయినవారు దౌర్జన్య మార్గాలనుగాని, అహింసా మార్గాలనుగాని ఉపయోగించి యీ కార్యాన్ని చక్కపెట్టవలసి ఉంటుంది.

సర్ ఆర్చిబాల్డు క్లార్కుకెర్

బ్రిటిషు ప్రతినిధి రష్యాచేరెను

మాస్కో, మార్చి 15:—

రష్యాలో బ్రిటిషు ప్రతినిధిగా క్రొత్తగా నియమింపబడిన సర్ ఆర్చిబాల్డుకెర్‌గారు శనివారం స్పెషిపెషులో దిగినట్లు మాస్కో రేడియో ప్రకటించెను.

సత్యమూర్తిగారు

మదరాసు, మార్చి 15:—

ఎస్. సత్యమూర్తిగారు, ఎం. ఎల్. ఎ., నిన్న ఉదయం ఢిల్లీకిపోయిరి. తిరిగి ఏప్రిలులో మదరాసు వత్తురు.

మతకలహ నివారణ

పిరికితనంతో అహింసను వరించవద్దు

సర్దారు పటేలు విజ్ఞప్తి

అహమ్మదాబాదు, మార్చి 14:—

సర్దారు వల్లభాయిపటేలు యీ సాయంత్రం అహమ్మదాబాదు బట్టలకర్తకుల సభలో ఉపన్యసిస్తూ యిట్లు చెప్పిరి:—

అహమ్మదాబాదుకు, గుజరాతుకు దండయాత్రభయంలేదు. గ్రామాలకు సలేభయంలేదు. భయపడి యిటుఅటు పరుగెత్తటంమంచిదికాదు. ఎవరిపని వారుశాంతగా చేసుకుంటు ఉండవలసిందే. అయితే క్లిష్టసమయంలో అల్లరులు గలభాలు జరక్కుండా మాత్రం జాగ్రత్త చేసుకోవలెను. రంగూను సింగపూరు పోయినవారు ఇండియాకు తిరిగివచ్చిరి. ఇప్పుడు స్వదేశాన్ని విడిచిపెట్టి యెక్కడికి పోగలరు? అవసరమైతే క్రమంగా పట్నాలనుంచి గ్రామాలకు పోవచ్చు.

ఈసమయంలోనే ధనవంతులంతా పేదవారికి సహాయంచేస్తూ వారి ప్రేమవిశ్వాసాలకు పాత్రులై అల్లరిమార్గాలకు దిగకుండా చేయవలసి ఉంటుంది.

మతకలహ నివారణ

మతకలహాల ఉపద్రవముండవచ్చునుగాని యెవరో చెప్పినట్లు యుద్ధమంతగడం అంతసులభంకాదు. ప్రత్యేక తమదేశభాగాన్ని తమకు కావలెనని కోరేవారిలో నూటికి 90 మంది యీదేశంలో అనాదినుంచి ఉన్నవాళ్లు వసికులే. వాళ్లను పిల్లలు తమలో యేకంచేసుకోలేకపోతే పిల్లదే తప్పు. నేను జెయిలులో ఉండగా అహమ్మదాబాదులో జరిగినట్టి మతకలహాన్ని అణచి వేయటానికి ప్రాణాలైనా అర్పించవలసి ఉంటుంది. అటువంటి కలహాలు వచ్చినపుడు పరిగెత్తిపోక ముఖ్యంగా అహింసామార్గాలతో యెదుర్కొనవలెను. అది సాధ్యంకాకపోతే న్యాయశాస్త్రరీత్యా ఆత్మరక్షణకు గల హక్కును ఉపయోగించుకోవచ్చు. ఎవైనా అహింసామార్గాన్ని పిరికితనం మూలంగా అవలంబించటం మాత్రం కూడదు.

స్వరాజ్యము మనకు శీఘ్రముగనే రాగలదు. అయితే దానిని మనము గ్రహింపగల్గి ఉండవలెను.

గ్రామీయుల బాధ్యత

కాంగ్రెసు మందిరంలో గ్రామ ప్రచారకుల సభలో సర్దారు పటేలుగారు ప్రసంగిస్తూ యిట్లు చెప్పిరి.

ఇంతవరకు పరిశ్రమల మూలంగా పట్నాలు అభివృద్ధి అయినవి. ఇప్పుడు యుద్ధభయంతో అంతా గ్రామాలకు చేరుతున్నారు. ఈవిధంగా గ్రామాలకు వచ్చేవారికి గ్రామములు ఆశ్రయంయిచ్చి రక్షించవలెను. ఆహారమునకు పనికివచ్చే పంటల నెక్కువగా పండించి ఆధాన్యాన్ని నిలవచేసుకోటం మంచిది. డబ్బువస్తుందనే భావంతో ఆపంటలు వేస్తే యితరదేశాలకు యెగుమతులుండవని తెలుసుకోవలెను. (అ. ప్రె.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.